WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టై ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036, 9949329705


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 192 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | ఆదివారం 6 జూలై 2025 | వెల : 2-00

# అమరావతికి మరో 20,494 ఎకరాలు



**భూసమీకరణకు ప్రభుత్వం నిర్ణయం.. 4 అంతర్జాతీయ కన్వెన్షన్ కేంద్రాలు**
**హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్‌కు ఆమోదం.. ప్రభుత్వ ఆఫీసులు, ప్రైవేటు సంస్థలకు భూమి**
**రాజధాని పనులకు కృష్ణా నుంచి ఇసుక అల్లూరి, అమరజీవి స్మారక చిహ్నాలు**
**చంద్రబాబు అధ్యక్షతన సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో 7 అంశాలకు ఆమోదం**

స్వర్ణసాగరం అమరావతి

రాజధాని అమరావతిలో 20,494 ఎకరాలను భూసమీకరణ ప్రక్రియ ద్వారా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. శనివారం ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్‌డీఏ 50వ అథారిటీ సమావేశంలో రాజధాని నిర్మాణానికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మొత్తం ఏడు అంశాలకు ఆమోదం తెలిపారు. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠ పురం, పెదమద్దూరు, యండ్రాయి, కార్లపూడిలేమల్లే, గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల్లో భూసమీకరణ చేయాలని నిర్ణయించారు. మందడం, రాయపూడి, పిచుకులపాలెంలో ఫైనాన్స్, స్పోర్ట్స్ సిటీలోని దాదాపు 58 ఎకరాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్‌ఎఫ్‌పీని ఆహ్వానించేందుకు అనుమతించారు. అలాగే అమరావతిలో నిర్మించే ఫైవ్‌స్టార్ హోటళ్లకు సమీపంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్‌డీఏ చేసిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. మందడంలో వివంతా, హిల్టన్ హోటల్స్, తుళ్లూరులో హయత్, లింగాయపాలెం నోవాటెల్ సమీపంలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి రెండున్నర ఎకరాల చొప్పున కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

**ఇసుక డీసిల్టేషన్‌కు అనుమతి**

రాజధాని అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు కృష్ణా నది నుంచి ఇసుకను డ్రెడ్జింగ్ చేసుకునేందుకు సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో అనుమతి మంజూరు చేశారు. ప్రస్తుతం రాజధానిలో రూ.49,040 కోట్ల విలువైన పనులు జరుగుతుండటంతో రానున్న రెండేళ్లలో వివిధ ప్రాజెక్టులకు 160 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరమవుతుందని సీఆర్‌డీఏ అంచనా వేసింది. రాజధాని నిర్మాణానికి అవసరమయ్యే ఇసుకను ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టింగ్ చేసుకునేందుకు అనుమతివ్వాలని జలవనరుల శాఖను కోరింది. రెండేళ్ల పాటు రాజధాని ప్రాజెక్టులకు అవసరమైన ఇసుకను తవ్వుకునేందుకు సమావేశంలో అనుమతించారు. ఇసుక డీసిల్టేషన్ ప్రక్రియకు రూ.286 కోట్ల మేర వ్యయం కానున్నట్లు అధికారులు తెలిపారు. - మిగతా3లో



## చెక్కతో చేసిన సాధారణ కుర్చీలా చూడొద్దు

- మోదీ ఎమోషనల్ స్పీచ్.. ఈ కుర్చీ ప్రత్యేకత ఇదే!
- ఇది భారత్-ట్రినిడాడ్ అండ్ టొబాగో మధ్య ఉన్న స్నేహం, నమ్మకం, దృఢమైన ప్రజాస్వామ్య బంధానికి నిదర్శనం
- ఏళ్ల పాటు బ్రిటీష్ పాలనలో ఉన్న ట్రినిడాడ్ అండ్ టొబాగోకు 1962లో విముక్తి
- దీంతో ఈ దేశానికి 1968లో ఓ ప్రత్యేక బహుమతిని పంపించింది భారత ప్రభుత్వం.



## 20ఏళ్ల తర్వాత.. ఒకే వేదికపై ఠాక్రే సోదరులు

- 2005లో విడిపోయిన వీరు దాదాపు 20 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం
- ఆంగ్ల మాధ్యమంలో చదువుకోవడం ద్వారా మన పిల్లలు సరైన విషయాలు నేర్చుకొనే అవకాశం లేకుండా పోతోంది
- ఇంగ్లీష్ మీడియంలో చదువుకున్నప్పటికీ తమ మాతృభాషలైన తెలుగు, తమిళం వంటి భాషల విషయంలో ఎంతో గర్వంగా ఉంటారు.

## మరో 30-40 ఏళ్లు జీవించాలని ఆశగా ఉంది

- టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా
- మరికొన్నేళ్లు ఆరోగ్యంగా జీవించగలననే దేవుని స్పష్టమైన సంకేతాలు తనకు అందుతున్నాయి
- బుద్ధుని బోధనల వ్యాప్తికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా
- ప్రస్తుతం తనకు 90 ఏళ్లు నిండటంతో 15వ దలైలామా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది

# బడిబాట పట్టేందుకు సాయం

- చిన్నారుల ఆవేదన విని చలించిపోయిన మంత్రి లోకేష్
- పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క సాధనం విద్య
- జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్న కసి, పట్టుదల ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవచ్చు
- నెల్లూరులోని ఈ చిన్నారులు తమ కలలను సాకారం చేసుకునేందుకు అన్నివిధాల అండగా నిలుస్తాం'



స్వర్ణసాగరం అమరావతి

చదువంటేనే అమ్మో అని భయపడిపోతుంటారు విద్యార్థులు. అలాంటిది మాకు చదువు చెప్పించండి సారూ! అంటూ నెల్లూరులో భిక్షాటన చేసే ఇద్దరు బాలురు అధికారులను బతిమాలిన సంఘటన ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి వెళ్లింది. దీనిపై ఆయన వెంటనే ఎక్స్ వేదికగా ఇలా స్పందించారు. 'నెల్లూరు విఆర్ స్కూలు వద్ద పెంచలయ్య, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారులు తమకు చదువు చెప్పించాలని కమిషనర్‌ను ప్రాధేయపడటం నన్ను కదిలించింది. ఆ చిన్నారుల విద్యాభ్యాసానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అక్కడి అధికారులను ఆదేశించాను. పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క సాధనం విద్య. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్న కసి, పట్టుదల ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవచ్చు. నెల్లూరులోని ఈ చిన్నారులు తమ కలలను సాకారం చేసుకునేందుకు అన్నివిధాల అండగా నిలుస్తాం' అని పోస్ట్ చేశారు. అలాగే అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన వెంకటరామ శ్రీకాంత్ అనే - మిగతా3లో



## పరిశ్రమల కేంద్రంగా ఎన్టీఆర్ జిల్లా

- ఎన్టీఆర్ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం
- నియోజకవర్గాల వారీగా ఉన్న వనరులను గుర్తించేలా టీంలను ఏర్పాటు చేస్తున్నాం
- స్వర్ణాంధ్ర నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం : మంత్రి సత్య కుమార్

స్వర్ణసాగరం విజయవాడ

ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధిపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో ఇంఛార్జ్ మంత్రి సత్య కుమార్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా ఉన్న వనరులు, పరిశ్రమల ఏర్పాటు, పర్యాటక అభివృద్ధి వంటి అంశాలపై ఎమ్మెల్యేలు, ఎంపీని అడిగి తెలుసుకున్నారు మంత్రి. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసే విధంగా - మిగతా3లో

## ఐదేళ్లు అరాచకాలు చేసి.. ఇప్పుడు నీతులు చెబుతున్నారా?



- వైకాపా నాయకులు అధికారం కోల్పోవడంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారు
- ఐదేళ్లు అరాచకాలు చేసి, ప్రజలను పీడించుకొని తిని.. ఇవాళ నీతులు చెబుతున్నారు
- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

స్వర్ణసాగరం అమరావతి

వైకాపా ఖాళీ అవడం ఖాయమని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. వైకాపా నాయకులు అధికారం కోల్పోవడంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఐదేళ్లు అరాచకాలు చేసి, ప్రజలను పీడించుకొని తిని.. ఇవాళ నీతులు చెబుతున్నారని ధ్వజమెత్తారు. త్వరలో వైకాపా కార్యాలయానికి టూ-లెట్ బోర్డు పెట్టబోతున్నారని.. అందుకే ఆందోళనలో ఆ పార్టీ నాయకులు ఏదేదో మాట్లాడుతున్నారని అన్నారు. బియ్యం కొట్టేసిన దొంగతో ప్రెస్ మీట్ పెట్టించడం సిగ్గుమాలిన చర్య అని పేర్కొన్నారు. దొంగలతో ప్రయాణం చేస్తున్న జగన్ రెడ్డి.. పెద్ద దొంగ అని మంత్రి అన్నారు. సింగయ్య మృతికి సంబంధించి విజువల్స్ అంతా - మిగతా3లో



## ట్రంప్ సుంకాలకు మోదీ తలొగ్గుతారు.. రాసి పెట్టుకోండి

- అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉంది
- 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది.
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు

## ఓటేసిన వారిని కాటేస్తారా?

- తండ్రికి మించిన అబద్ధాలు లోకేష్ మాట్లాడుతున్నారు
- మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత బొత్స సత్యనారాయణ
- ప్రజాస్వామ్యంలో రాజకీయాల్లో రెండు పక్షాలు ఉంటాయి
- చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇద్దరు హామీలు ఇచ్చారు. నెలలు గడుస్తున్నాయి. ఆ హామీలు ఎప్పుడు అమలు చేస్తారు?



స్వర్ణసాగరం పార్వతీపురం

తండ్రికి మించిన అబద్ధాలు లోకేష్ మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. శనివారం వైఎస్సార్‌సీపీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. రీజనల్ కో-ఆర్డినేటర్ కురుసాల కన్నబాబు. అరకు ఎంపీ గుమ్మా తనూజ రాణి, ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ మంత్రులు పాముల పుష్పా శ్రీవాణి, పీడిక రాజన్న దొర, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, విశ్వాసరాయి కళావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో రాజకీయాల్లో రెండు పక్షాలు ఉంటాయి. ఒకటి అధికార పక్షం - మిగతా3లో

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# 20ఏళ్ల తర్వాత.. ఒకే వేదికపై ఠాక్రే సోదరులు



**ముంబయి:** విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే రాజ్ ఠాక్రేలు దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికను పంచుకున్నారు. మహారాష్ట్రలో త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడంతో ఇది ప్రతిపక్షాల విజయంగా పేర్కొంటూ.. నేడు ముంబయి వేదికగా 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో శివసేన యూబీటీ నేత ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన నేత రాజ్ ఠాక్రేలు కుటుంబసమేతంగా పాల్గొన్నారు. ఛత్రపతి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 2005లో విడిపోయిన వీరు దాదాపు 20 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారనుంది. ఈ కార్యక్రమంలో రాజ్ ఠాక్రే మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఆంగ్ల మాధ్యమంలో చదువుకోవడం ద్వారా మన పిల్లలు సరైన విషయాలు నేర్చుకొనే అవకాశం లేకుండా పోతోందని మోదీ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. దక్షిణ భారతదేశంలో ఎందరో సినీనటులు, రాజకీయ నాయకులు ఇంగ్లీష్ మీడియంలో చదువుకున్నప్పటికీ తమ మాతృభాషలైన తెలుగు, తమిళం వంటి భాషల విషయంలో ఎంతో గర్వంగా ఉంటారన్నారు. అలాగే మహారాష్ట్ర నేతలకు, ప్రజలకు కూడా తమ భాషపై అభిమానం ఉంటుందని పేర్కొన్నారు. తమకు హిందీ భాషపై వ్యతిరేకత ఎప్పుడూ లేదని రాజ్ అన్నారు. అయితే ఇతరులపై ఆ భాషను బలవంతంగా రుద్దాలని చూస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. తమ పూర్వీకులు మరాఠా సామ్రాజ్యాన్ని ఎన్ని ప్రాంతాలకు విస్తరించినప్పటికీ ఎప్పుడూ అక్కడి వారిపై మరాఠీని బలవంతంగా రుద్దలేదని రాజ్ పేర్కొన్నారు. కానీ కేంద్రప్రభుత్వం మాత్రం ఇతర రాష్ట్రాలపై త్రిభాషా సూత్రాన్ని ప్రయోగించాలని ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఇప్పటికీ దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు, ఇతర హైకోర్టులలో అన్ని ఉత్తర్వులు ఆంగ్లభాషలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని ఈ విధానాన్ని మహారాష్ట్రపై రుద్దాలని చూస్తే.. ఏం జరుగుతుందో ఇప్పటికైనా కేంద్రం తెలుసుకోవాలని హెచ్చరించారు. తమను ఒకచోట చేర్చడం ఎవరికీ సాధ్యం కాలేదని.. చివరికి బాల్ ఠాక్రే సైతం చేయలేకపోయిన పనిని.. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ రాష్ట్రానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం ద్వారా చేశారని రాజ్ ఠాక్రే అన్నారు. అనుకోకుండానే ఆయన తమని ఒకే వేదిక పైకి తీసుకువచ్చారని అన్నారు. ఇకపై రాష్ట్ర ఐక్యత విషయంలో తాము ఎప్పటికీ ఒక్కటిగా ఉంటామని పేర్కొన్నారు.

# ట్రంప్ సుంకాలకు మోదీ తలొగ్గుతారు.. రాసి పెట్టుకోండి





**ఇంటర్నెట్ డెస్క్:** మూడు నెలల క్రితం భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని.. తన మాటలు నమ్మకపోతే రాసిపెట్టుకోవాలని వ్యాఖ్యానించారు. అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉందని స్పష్టం చేశారు. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు.

**నవ భారత్‌కు ఆకాశమూ హద్దు కాదు**

అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ప్లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. అయితే ఈ సడలింపులను ఆమోదిస్తే, మన దేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశమైనందున, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. వాణిజ్య చర్చల నిమిత్తం ఇటీవల అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగివచ్చింది. దీంతో అమెరికా–భారత్ మధ్య ఈనెల 9లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# విపత్తు మిగిల్చిన విషాదం..!

# పాపం అనాథగా ఆ చిట్టితల్లి..



ప్రకృతి వైపరిత్యాలు ఎవ్వరికి ఎలాంటి విషాదాన్ని ఇస్తుందో చెప్పలేం. అమాంతం ఉప్పెనలా విరుచుకపడే ఆ విలయం మిగిల్చే బాధ మాటలకందనిది. అందుకు సంబంధించి ఎన్నో ఉదంతాలను చూశాం. అలానే ఇటీవల కురిసిన భారీ వర్షాలు హిమచల్ ప్రదేశాన్ని ఎంతలా అతలా కుతలం చేశాయో తెలిసిందే. అయితే దాని కారణంగా అనాథగా మారిన ఓ చిట్టితల్లి ఉదంతం ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇంతకీ ఆ చిన్నారి ఎలా బతికి బట్టగట్టకలిగిందంటే.. అసలేం జరిగిందంటే..ఎడతెరపిలేని వర్షాలకు వరదలు సంభవించి హిమచల్‌ప్రదేశ్ అతలాకుతలమైన సంగతి తెలిసింది. ఈ ప్రకృతి వైరిత్యం కారణంగా భారీగా ఆస్తి, జన నష్టం జరిగింది. అయితే ఈ దుర్ఘటనలో హిమచల్ ప్రదేశ్‌లోని సిరాజ్ అనే ప్రాంతంలో ఓ కుటుంబం మొత్తం ఈ విపత్తుకు బలైపోయింది. ఆ కుటుంబానికి చెందిన 11 నెలల కూతురు ఒక్కత్తే బతికి బట్టగట్టగలిగింది. ఈ విపత్తు కారణంగా ఒరిగిపోయిన చెట్లు, భవనాల శిథిలాలను తొలగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి ఆ చిన్నారి లభించడం విశేషం. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా వచ్చిన వరదలకు ఆ చిన్నారి ఇల్లు తుడిచిపెట్టుకుపోయింది. ఈ ఘటనలో ఆమె తల్లి, తండ్రి, నానమ్మ చనిపోగా, ఆ చిన్నారి ఒక్కత్తే అనాథగా మిగిలిపోయింది. ఇవేమి ఆ చిన్నారికి తెలియక అమాయకంగా అందరిని చూస్తున్న తీరు అందరిని కలచివేస్తోంది. శిథిలంగా మారిన ఆ ఇల్లు పర్వాడ గ్రామానికి చెందని రమేష్ ఇల్లుగా గుర్తించారు. ఆ ఇల్లు డ్రెయిన్ సమీపంలో ఉండటంతో, జూన్ 30న కురిసిన వర్షాలకు నీటి ఉధృతి ఎక్కువై కొట్టుకుపోయింది.

అయితే దీనిని ముందుగానే గమనించి రమేష్ కూతురిని ఇంటిలోపల పడుకోబెట్టి, తన భార్య తల్లితో కలిసి ఇంటి వెనకకు వెళ్లాడు. అంతే ఆ వరద ప్రవాహంలో ముగ్గురు కొట్టుకుపోయారు. ఐతే చిన్నారి ఇంటిలోనే ఉండటంతో సురక్షితంగా శిథిలాల కింద బిక్కుబిక్కుమంటూ ఏడుస్తూ ఉందని చెబుతున్నారు అధికారులు. ఆ చిన్నారి పేరు నిఖితగా గుర్తించారు. అయితే రెస్క్యూ సిబ్బంది ఆ చిన్నారి తండ్రి మృతదేహాన్ని వెలికితీశారు కానీ తల్లి, భార్య మృతదేహాలు మాత్రం కానరాలేదు. అందుకోసం ముమ్మరంగా గాలించేందుకు రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగినట్లు వెల్లడించారు అధికారులు. ప్రస్తుతం ఆ చిన్నారి మేనత్త తారాదేవి సంరక్షణలో ఉన్నట్లు తెలిపారు. ఈ హృదయవిదారక ఘటన గురించి నెట్టింట వైరల్ అవ్వడంతో ఆ చిన్నారిని దత్తత తీసుకుంటామంటూ సోషల్ మీడియాలో పెద్దఎత్తున అభ్యర్థనలు రావడం విశేషం. విత్తుల సహాయ నిర్వహణ అధికారి స్మృతికా నేగి ఆ చిన్నారి నికితా బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఆ చిన్నారి తన మేనత్త పర్యవేక్షణలో ఉందని తెలిపారు. కాగా, ఈ హిమచల్‌ప్రదేశ్ వర్ష బీభత్సానికి సుమారు 700 కోట్ల మేర ఆస్తి నష్టం తోపాటు 69 మంది దాక మృత్యువాత పడ్డారు.

## చెక్కతో చేసిన సాధారణ కుర్చీలా చూడొద్దు



ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎమోషనల్ అయ్యారు. అక్కడి పార్లమెంట్‌కు హాజరైన మోదీ.. ఇరు దేశాల మధ్య అనుబంధం గురించి మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. ట్రినిడాడ్ అండ్ టొబాగోతో భారత్‌కు ఉన్న అనుబంధం, చారిత్రాత్మక సంబంధాల గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రసంగం మధ్యలో స్పీకర్ చెయిర్ గురించి ప్రస్తావించారు మోదీ. దీన్ని చెక్కతో చేసిన సాధారణ కుర్చీలా చూడొద్దని.. ఇది భారత్–ట్రినిడాడ్ అండ్ టొబాగో మధ్య ఉన్న స్నేహం, నమ్మకం, దృఢమైన ప్రజాస్వామ్య బంధానికి నిదర్శనమని తెలిపారు. ప్రధాని ప్రస్తావనతో అసలు ఈ కుర్చీకి ఉన్న చరిత్ర ఏంటో కనుక్కొనేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. మరి.. చెయిర్ హిస్టరీ ఏంటో ఇప్పుడు చూద్దాం..

**ఇందిర హయాంలోనే..**

ఏళ్ల పాటు బ్రిటీష్ పాలనలో ఉన్న ట్రినిడాడ్ అండ్ టొబాగోకు 1962లో విముక్తి లభించింది. దీంతో ఈ దేశానికి 1968లో ఓ ప్రత్యేక బహుమతిని పంపించింది భారత ప్రభుత్వం. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ.. పార్లమెంట్‌లో స్పీకర్ కూర్చునేందుకు ఓ ప్రత్యేక కుర్చీని తయారు చేయించి ట్రినిడాడ్ అండ్ టొబాగోకు గిఫ్ట్‌గా పంపించారు. ఫిబ్రవరి 8వ తేదీ, 1968న భారత హైకమిషనర్ మునీలాల్ ఈ కుర్చీని అక్కడి ప్రభుత్వానికి అందజేశారు. ఇరు దేశాల మధ్య బంధం మరింత బలపడేందుకు ఇది దోహదపడింది. అలాంటి కుర్చీని, ట్రినిడాడ్‌తో భారత్‌కు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ తాజాగా ఎమోషనల్ అయ్యారు మోదీ.

**180 ఏళ్ల కిందే..**

ట్రినిడాడ్ అండ్ టొబాగోకు 180 ఏళ్ల కిందే భారతీయులు వచ్చారని ప్రధాని మోదీ తెలిపారు. సుదూర ప్రయాణాలు చేస్తూ, సముద్రాలు దాటి ఇండియన్స్ ఇక్కడికి చేరుకున్నారని చెప్పుకొచ్చారు. కరీబియన్ నేలతో తమకు గట్టి అనుబంధం ఏర్పడిందని, ఇక్కడివారితో భారతీయులు చాలా బాగా కలిసిపోయారని పేర్కొన్నారు. రాజకీయాల దగ్గర నుంచి కవిత్వం, క్రికెట్, వ్యాపారం వరకు.. ప్రతి విభాగంలో భారతీయులు భాగస్వాములు అవుతూ కీలకపాత్ర పోషిస్తున్నారని మెచ్చుకున్నారు మోదీ.

## మరో 30-40 ఏళ్లు జీవించాలని ఆశగా ఉంది



**ఇంటర్నెట్ డెస్క్:** టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని..ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన తన మనసులోని మరో విషయాన్ని బయటపెట్టారు. జులై 6న తన 90వ పుట్టిన రోజు వేడుక నిర్వహించుకోనున్న నేపథ్యంలో.. ఆయన అనుచరులు దలైలామా దీర్ఘాయుష్షు కోసం పలు ప్రార్థనలు నిర్వహించారు. అందులోభాగంగా టిబెట్ బౌద్ధమత గురువు మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేస్తూ మరో 30–40 ఏళ్లు జీవించాలని ఉందనే తన ఆకాంక్షను వ్యక్తంచేశారు. మరికొన్నేళ్లు ఆరోగ్యంగా జీవించగలననే దేవుని స్పష్టమైన సంకేతాలు తనకు అందుతున్నాయన్నారు. బుద్ధుని బోధనల వ్యాప్తికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. గతంలోనూ దలైలామా తన ఆయుష్షు గురించి మాట్లాడుతూ..తాను 110 ఏళ్లు జీవిస్తానని ఓ కల వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తనకు 90 ఏళ్లు నిండటంతో 15వ దలైలామా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని.. దానిని నిర్వహించే అధికారం గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని ఇటీవల టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తేల్చిచెప్పారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. 2011 సెప్టెంబర్ 24నే తాను టిబెట్ బౌద్ధ మత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో భేటీ నిర్వహించి.. తన వారసుడి ఎంపిక కొనసాగించాలా..?అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. దీనికి అన్నివర్గాల నుంచి సానుకూల స్పందనలు వచ్చాయన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకొనే అధికారం ఎవరికీ లేదని చైనాను ఉద్దేశించి అన్నారు. కాగా.. టిబెట్‌పై పట్టు కోసం భవిష్యత్తులో దలైలామా స్థానాన్ని కబ్జా చేయాలని చైనా భావిస్తోంది. ఆ స్థానం ఎంపికలో పంచయిన్ లామా పాత్ర చాలా కీలకం. టిబెట్‌లోనే ఉండిపోయిన పంచయిన్ లామా 1989లో అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయనపై విష ప్రయోగం చేశారంటారు. పంచయిన్ లామా వారసుడిగా ఎంపికైన బాలుడిని తన అధీనంలో ఉంచుకొన్నట్లు కొన్నేళ్ల కిందట బీజింగ్ ప్రకటించింది. ఈ ఎత్తుగడలను గ్రహించిన దలైలామా తన పునర్జన్మ టిబెట్ బయట కూడా జరగొచ్చని ప్రకటించారు. దీంతోపాటు వారసుడిని (పునర్జన్మ పొందిన బాలుడిని) ఎంపిక చేసే ప్రక్రియ కూడా తమదేనని తేల్చిచెప్పారు.

## ఆయన ప్రజలను చంపుతూనే ఉంటారు

## పుతిన్ తీరుపై ట్రంప్

## అసహనం



ఇంటర్నెట్‌డెస్క్: ఉక్రెయిన్‌పై రష్యాతో యుద్ధ విరమణ చేయించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నానాతంటాలు పడుతున్నారు. ఆ దిశగా ఎలాంటి పురోగతి లేకపోవడంతో అసహనం వ్యక్తంచేస్తోన్న ఆయన.. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై పరుష వ్యాఖ్యలు చేశారు అలాగే మాస్కోపై మరిన్ని ఆంక్షలు ఉండొచ్చని బెదిరింపులకు పాల్పడ్డారు. "ఆయన (పుతిన్) అంతే. మనుషులను చంపుతూనే ఉండాలని కోరుకుంటున్నారు. అది ఏమాత్రం మంచిదికాదు" అని మీడియా ఎదుట ఆగ్రహం వ్యక్తంచేశారు అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం 10 గంటలకు ఉక్రెయిన్ యుద్ధం తదితర అశాలపై పుతిన్–ట్రంప్ సుమారు గంటసేపు చర్చలు జరిపారు. ఇంత చేసినా వారు ఏ నిర్ణయానికి రాలేదు. ఈ విషయాన్ని స్వయంగా ట్రంప్ ఆ తర్వాత అంగీకరించారు. ఈ విషయంపై జర్నలిస్టులతో ఆయన చెబుతూనే.. "మేము ఈ రోజు ఎటువంటి పురోగతి సాధించలేదు. ఫోన్‌కాల్‌లో సుదీర్ఘంగా మాట్లాడుకొన్నాం. ఇరాన్ విషయం సహా పలు అంశాలపై మాట్లాడుకొన్నాం. మీకు తెలుసు కదా ఉక్రెయిన్ అంశం చర్చకు వచ్చింది. ఆ విషయంలో నేను ఏమాత్రం సంతృప్తిగా లేను. ఏమాత్రం పురోగతి సాధించలేదు" అని ట్రంప్ నిరాశ వ్యక్తంచేశారు. యుద్ధంలో రష్యా ఓడితే అమెరికా మాపై దృష్టి పెడుతుంది: చైనా భయాన్ని నిక్కచ్చిగా చెప్పేసిన విదేశాంగ మంత్రి

ఆ అంశంపై పుతిన్ సహాయకుడు యూరీ ఉష్కోవ్ మాట్లాడుతూ ఇరువురు నాయకులు సూటిగా చర్చించుకొన్నారు. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని ట్రంప్ సూచించినా.. పుతిన్ మాత్రం తిరస్కరించారు. ఈ యుద్ధానికి కారణమైన అంశాల్లో రష్యా లక్ష్యాలను సాధించడానికి కట్టుబడి ఉన్నట్లు తేల్చిచెప్పారు. అదే సమయంలో దౌత్య మార్గంలో అంతిమంగా పరిష్కరించుకొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. యుద్ధ విరమణ కోసం ట్రంప్–పుతిన్ చర్చించుకోవడం ఇది ఆరోసారి. ఉక్రెయిన్‌పై కఠిన వైఖరితో వ్యవహరిస్తోన్న రష్యా.. అమెరికా అధ్యక్షుడితో సమావేశం ముగిసిన కొద్దిసేపటికే ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా 13 ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని భారీ

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# అమరావతికి మరో 20,494 ఎకరాలు

-మొదటిపేజీ తరువాయి

**వివిధ సంస్థలకు భూకేటాయింపులు**



అమరావతి రాజధానిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులపై మంత్రుల సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం తెలిపారు. సీబీఐకు 2 ఎకరాలు, జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు 2 ఎకరాలు, స్టేట్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు 5 ఎకరాలు, ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌కు 0.495 ఎకరాలు, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీకి 12 ఎకరాలు, ఎంఎస్‌కే ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీకి 12 ఎకరాలు కేటాయించేందుకు అంగీకరించారు. అలాగే ఆదాయ పన్ను శాఖకు 2 ఎకరాలు, ఏపీ గ్రామీణ బ్యాంక్‌కు 2 ఎకరాలు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 0.40 ఎకరాలు, ఎస్‌ఐబీకి 0.50 ఎకరాలు, కిమ్స్ ఆసుపత్రి, మెడికల్ కళాశాలలకు 25 ఎకరాలు, బీజేపీ కార్యాలయ నిర్మాణానికి 2 ఎకరాలు, బాసిల్ ఉడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు 4 ఎకరాలు కేటాయించేందుకు ఆమోదం తెలిపారు. గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, అంబికా గ్రూప్‌లకు గతంలో కేటాయించిన 1.40 ఎకరాలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. మంగళగిరి సమీపంలో ఈ-15 రహదారిపై నాలుగు లేన్ల ఆర్‌ఓబీ నిర్మాణానికి ఆమోదం తెలిపారు.

**అల్లూరి, అమరజీవి స్మారక చిహ్నాలు**

రాజధాని అమరావతిలో స్ఫూర్తి ప్రదాతల స్మారక చిహ్నాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలను ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులకు సూచించారు. వివిధ ప్రాంతాల్లో నిర్మించే ఎకో పార్కులకు మంచి పేర్లు పెట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొత్త ప్రాజెక్టుల కోసం అధికారులు ఎలాంటి భేషజాలు లేకుండా ప్రయత్నాలు చేయాలని సూచించారు. అమరావతి రాజధాని రాష్ట్ర ప్రజల సెంటిమెంట్ అని, గతంలో రాష్ట్ర సచివాలయాన్ని రికార్డు సమయంలో నిర్మించామని, అదే స్ఫూర్తితో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అమరావతిలో ఎయిర్‌పోర్టు నిర్మాణం విషయంలో కేంద్రంతో సంప్రదింపులు చేయాలని అధికారులకు సూచించారు. రాజధానిలో నిర్మించతలపెట్టిన ఏ ప్రాజెక్టూ ఆలస్యం కాకుండా చూడాలన్నారు. కొత్తగా వచ్చే ప్రాజెక్టులకు అనుమతులను త్వరితగతిన ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. నిర్మాణ పనులు సరిగా చేయని సంస్థలకు నోటీసులిచ్చి వివరణ తీసుకోవాలని, గడువులోగా పూర్తి చేసేలా నిర్దేశించాలని చంద్రబాబు సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఆర్‌డీఏ ఏడీసీ, ఆర్థిక శాఖ, సీసీఎల్‌ఏకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం మంత్రి నారాయణ సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు.

**రాజధానికి భూములివ్వం**
**పొన్నెకల్లు గ్రామసభలో ఆందోళన**

రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చే ప్రసక్తే లేదని గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామ రైతులు తేల్చి చెప్పారు. శనివారం తాడికొండ మండలం గరికపాడు, పొన్నెకల్లు, నిడుముక్కల గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ రెండో దశకు సంబంధించి గ్రామ సభలను నిర్వహించారు. పొన్నెకల్లు గ్రామసభను రద్దు చేయాలని రైతులు ఆందోళనలు చేపట్టారు. ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, ఆర్‌డీవో శ్రీనివాస్, ఇతర అధికారులు స్టేజ్‌పైకి రాగానే రైతులు ఒక్కసారిగా అక్కడికి వచ్చి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. రైతులు శాంతించకపోవడంతో తాత్కాలికంగా గ్రామసభను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

**క్యాన్సర్ బాధిత కార్యకర్తకు సీఎం వీడియో కాల్**
**చంద్రబాబును చూడాలన్న కోరిక మేరకు ఫోన్**

క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న టీడీపీ కార్యకర్త కోరికను సీఎం చంద్రబాబు తీర్చారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం మోరంపూడి జంక్షన్‌కు చెందిన ఆకుల కృష్ణ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. కృష్ణ తొలి నుంచీ టీడీపీ అభిమాని. చంద్రబాబు అంటే అమిత ఇష్టం. తన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో చంద్రబాబుతో ఒక్కసారైనా మాట్లాడాలని కృష్ణ కోరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న చంద్రబాబు శనివారం స్వయంగా కృష్ణకు వీడియో కాల్ చేసి మాట్లాడారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, అన్ని విధాల ఆదుకుంటామని కృష్ణ కుటుంబానికి భరోసా ఇచ్చారు. చంద్రబాబు ఫోన్ చేయడంపై కృష్ణ సంతోషం వ్యక్తం చేశారు.

# ఓటేసిన వారిని కాటేస్తారా?

-మొదటిపేజీ తరువాయి

రెండోది ప్రతి పక్షం, ప్రతి పక్షం బాధ్యత ప్రజలు పడుతున్న ఇబ్బందులపై గొంతుగా నిలవడం. ఇచ్చిన హామీలపై నిలదీయడం ప్రతి పక్షం బాధ్యత. అమలు కానీ హామీలపై అడిగితే కేసులు పెట్టడం, నలకమందం అనడం సంప్రదాయం కాదు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇద్దరు హామీలు ఇచ్చారు. నెలలు గడుస్తున్నాయి. ఆ హామీలు ఎప్పుడు అమలు చేస్తారు?" అంటూ బొత్స ప్రశ్నించారు. 40 శాతం ఓట్లు ఉన్న మాకు ప్రజలు తరపున అడిగే హక్కు ఉంది. జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామీణ స్థాయిలో ఈ మోసాలపై నిలదీస్తాం. ఏడాది పాలనలో ఉద్యోగాలు తీసి.. నిరుద్యోగ భృతి మాట లేకుండా చేశారు. ఈ ఏడాది నెలకు రూ.3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి రూ.36 వేలు ఎప్పుడు ఇస్తారు?. మా ప్రభుత్వంలో హామీల అమలు కోసం మేనిఫెస్టోను జేబులో పెట్టుకుని తిరిగితే.. కుటమి నాయకులు అమలు చేయలేక వారి మేనిఫెస్టోను బిరువాలో పెట్టారు." అంటూ బొత్స దుయ్యబట్టారు.

"పువ్వు పుట్టిగానే పరిమళించినట్లు లోకేష్ మంత్రి అయ్యారు. తండ్రికి మించిన అబద్ధాలు లోకేష్ మాట్లాడుతున్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం "పేరు గొప్ప.. ఊరు దిబ్బ" అన్నట్లు ఉంది. ఏడాది పుర్తి అయినా కేంద్రం ఇచ్చిన సాయం తప్ప రాష్ట్ర హామీ ఏమైంది?. సభ సాక్షిగా మే నెలలో ఇస్తామని చెప్పిన మంత్రి లోకేష్ ఏ మే నెలలో ఇస్తారో చెప్పాలి. వైద్య విద్యార్థులపై ఆడ పిల్లలు, చిన్న పిల్లలు అని చూడకుండా లాఠీఛార్జ్ చేయడం ప్రభుత్వ ధర్మం కాదు. ఏమి చేసిన అడిగే వారే లేరని వ్యవహరించడం సరికాదు. మనిషికి ఉన్న ఆశపైనే మోసపురిత రాజకీయాలు చంద్రబాబు చేస్తారు. ..చంద్రబాబు ఎప్పుడూ రైతులు, మహిళాలనే మోసం చేసి ముఖ్యమంత్రి అవుతున్నారు. రాష్ట్రంలో రైతులకు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు. సరైన గిట్టుబాటు ధర కల్పించే బాద్యత ప్రభుత్వనిదే. వాటిపై మాట్లాడితే కేసులు పెట్టి తాట తీస్తామని వ్యాఖ్యలు చేస్తారా?. ఉపాధి హామీలో ఎప్పుడైనా మూడు నెలల బకాయిలు చెల్లించకుండా ఉంచారా?. రెక్క ఆడితే కానీ డొక్కా ఆడాని వారిని ఇబ్బందులకు గురి చేస్తారా?. మంత్రి పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారు" అంటూ బొత్స నిలదీశారు.




**కూటమి సర్కార్ నయ వంచన: కన్నబాబు**

మాజీ మంత్రి కురుసాల కన్నబాబు మాట్లాడుతూ.. మోసపోయింది ప్రజలు తప్ప.. చంద్రబాబు కాదు. ఓటేసిన వాడిని కాటేసిన వారు ఎవరైనా ఉన్నారా అంటే అది చంద్రబాబే.. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పథకాలు కాపీ కొట్టి.. పక్క రాష్ట్రాల్లో కొన్ని కాపీ కొట్టి నయవంచన చేశారు. 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని చేతులెత్తేసిన ఘనత చంద్రబాబుది. ఎన్నికల సమయంలో హామీలు అమలు చేస్తామని బాండ్లపై సంతకాలు చేసిన హామీ ఏమయింది?. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్య పరచాలి. ఏడాది పాలనలో ఏవిధంగా సంక్షేమ పథకాలు అమలు చేయలేదో ప్రజలకు వివరించాలి. సంక్షేమ పథకాలు అమలు చేసామని చెప్పిన చంద్రబాబును ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. ఎన్నికల్లో ప్రజల్లో మోసం చేసే గెలిచిన నాయకుల్లో చంద్రబాబు గిన్నిస్ రికార్డులు సాధిస్తారు. ఎన్నికల మేనిఫెస్టోలో బాబు ష్యూరిటీ అని చంద్రబాబు ప్రమాణం చేశారు. తల్లి వందనం కార్యక్రమంలో సర్పంచ్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి పథకం రాకుండా చేశారు. రాష్ట్రంలో లక్షలాది మహిళాలకు తల్లికి వందనం రాలేదు అన్నది నిజం. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పచ్చి అబద్ధాలు ఆడి అధికారం దక్కించుకున్నారు. గతంలో కూడా ఆనాడు చంద్రబాబు 89 వేల కోట్లు రుణ మాఫీ చేయ్యల్సి వస్తే 15వేల కోట్లు మాత్రమే రుణ మాఫీ చేశారు. మీరు కనబడితే తొలి అడుగు కాదు తొలిసారిగా మిమ్మల్ని నిలదీస్తారు ప్రజలు. మా ప్రభుత్వంలో ఇచ్చిన సంక్షేమన్ని నేరుగా ఇంటికి వెళ్లి తెలియజేశాం. మీరు చేసిన ప్రతి అరాచకాన్ని 2.0 లో ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకుంటారు" అని కన్నబాబు చెప్పారు.

# ఏపీ కేంద్రంగా ఉగ్రకార్యాకలాపాలు

**విజయవాడ :** భారత దేశంలో ఉగ్రవాదులు అంటే గుర్తుకు వచ్చేది జమ్మూ కశ్మీర్, తర్వాత రాజస్థాన్, పంజాబ్, ఢిల్లీ, ముంబై గుర్తొస్తాయి. కానీ, ప్రస్తుతం దేశమంతా ఉగ్రవాదులు విస్తరిస్తున్నారు. అయితే ఇంతకాలం ప్రశాంతం అనుకున్న ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా పట్టుబడుతున్న ఉగ్రవాదులు తెలుగువారు ఉలిక్కిపడేలా చేస్తున్నారు. ఈ ఘటనలతో ఆంధ్రప్రదేశ్ ఉగ్రవాదుల ఆశ్రయంగా మారిందా అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మే నెలలో విజయనగరంలో ఇద్దరు ఉగ్రవాదులను ఎన్‌ఐఏ అరెస్టు చేసింది. పేలుళ్లకు కుట్ర పన్నిన సమయంలో పక్కా సమాచారంతో ఇద్దరిని అరెస్టు చేశారు. దీంతో ప్రశాంతంగా ఉండే విజయనగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఇక తాజాగా రాయలసీమలోని అన్నమయ్య జిల్లాలో మరో ఇద్దరు ఉగ్రవాదులు పట్టుపడ్డారు. ఈ ఘటన ఆంధ్రప్రదేశ్‌లో కలకలం రేపింది. 30 ఏళ్లుగా పరారీలో ఉన్న ఇద్దరు మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులు, అబూబక్కర్ సిద్దీక్(60), మొహమ్మద్ అలీ అలియాస్ యూనుస్ (కేరళలోని మేళపలయం), తమిళనాడు యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్), ఆంధ్రప్రదేశ్ పోలీసుల సహకారంతో జూన్ 30న అరెస్టయ్యారు. వీరు 1995లో చెన్నైలో హిందూ మున్నాని కార్యాలయంలో బాంబు పేలుడు, నాగూరులో పార్సిల్ బాంబు దాడి, 1999లో చెన్నై, తిరుచ్చి, కోయంబత్తూరు, కేరళలో ఏడు చోట్ల బాంబు దాడులు, 2011లో ఎల్.కే. అద్వానీ రథయాత్ర సమయంలో పైపు బాంబు దాడి కుట్రతో సహా అనేక ఉగ్రవాద కార్యకలాపాల్లో నిందితులుగా ఉన్నారు.అబూబక్కర్ సిద్దీక్, మొహమ్మద్ అలీ అలియాస్ యూనుస్ రాయచోటిలో మారువేషంలో జీవనం సాగిస్తున్నారు. సిద్దీక్ స్థానియ యువతిని పెళ్లి చేసుకుని ఇక్కడే అందరితో కలిసిపోయాడు. స్థానికులతో పరిచయాలు పెంచుకున్నాడు. చీరల వ్యాపారం చేస్తున్నాడు. మహ్మద్ అలీ మరో చిరు వ్యాపారం చేస్తున్నాడు. స్థానికులు వీరి గురించి తెలియకుండా సహకారం అందిస్తూ వచ్చారు.చెన్నై ఇంటెలిజెన్స్ బ్యూరో, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ) రెండు నెలల పాటు వీరిపై నిఘా పెట్టాయి. స్థానిక పోలీసుల సహాయంతో వీరిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు తర్వాత వీరిని తమిళనాడుకు తరలించారు, అక్కడ మరింత దర్యాప్తు జరుగుతోంది. ఈ ఘటన స్థానికుల్లో భయాందోళన కలిగించింది. ఇంతకాలం ఉగ్రవాదులు తమ మధ్య సాధారణంగా తిరుగుతూ ఉండటం షాక్‌కు గురిచేసిందిఆంధ్రప్రదేశ్ ఉగ్రవాదులకు ఆశ్రయంగా మారుతోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రాయచోటి వంటి చిన్న పట్టణాల్లో ఉగ్రవాదులు మారువేషంలో దాక్కున్న సంఘటనలు బయటపడటంతో జాతీయస్థాయిలో చర్చనీయాంశమైంది.ఆంధ్రప్రదేశ్‌లో గతంలోను పలుమార్లు ఉగ్రవాదులు పట్టుబడ్డారు. 2007లో హైదరాబాద్‌లోని మక్కా మసీదు వద్ద జరిగిన బాంబు పేలుళ్లు, 2013లో దిల్‌సుఖ్‌నగర్ బాంబు దాడులలో భారతీయ ముజాహిదీన్ (ఐఎమ్) వంటి సంస్థలతో సంబంధం ఉన్న ఉగ్రవాదులు పట్టుబడ్డారు. ఈ ఘటనలలో ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు ఉగ్రవాదులకు తాత్కాలిక ఆశ్రయంగా ఉపయోగపడినట్లు దర్యాప్తులో తేలింది. 2014?16 మధ్య, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి ఇస్లామిక్ స్టేట్‌తో సంబంధాలున్న కొందరు వ్యక్తులు గుర్తించబడ్డారు. ఎన్‌ఐఏ. దర్యాప్తులో గుంటూరు, నెల్లూరు వంటి ప్రాంతాలలో ఐఎస్ రిక్రూట్‌మెంట్ కార్యకలాపాలకు సంబంధించిన కొందరు అనుమానితులు అరెస్టయ్యారు. మదనపల్లి, రాజమండ్రిలో కూడా ఉగ్రవాదులను ఎన్‌ఐఏ అరెస్టు చేసింది. జమ్మూ కశ్మీర్‌కు చెందిన ఉగ్రవాది గతంలో మదనపల్లికి చెందిన యువతిని పెళ్లి చేసుకుని ఇక్కడే స్థిరపడ్డాడు. చాలాకాలం తర్వాత అతడిని ఎన్‌ఐఏ గుర్తించింది. ఎల్‌కే.అద్వానీ హత్యకు యత్నించిన ఉగ్రవాదులను 2013లో రాజమండ్రిలో పోలీసులు అరెస్టు చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు ప్రధానంగా జమ్మూ కాశ్మీర్ లేదా ఇతర ఉత్తర రాష్ట్రాలతో పోలిస్తే తక్కువగా ఉన్నప్పటికీ విజయనగరం, రాయచోటి వంటి సంఘటనలు రాష్ట్రంలో నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి.




## పరిశ్రమల కేంద్రంగా ఎన్టీఆర్ జిల్లా

-మొదటిపేజీ తరువాయి

కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా ఉన్న వనరులను గుర్తించేలా టీంలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి కాంక్షకులుగా ఉన్న వారిని గుర్తించి.. వారి సలహాలను తీసుకుంటామన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. అగ్రికల్చరల్, ఇండస్ట్రీయల్, సర్వీస్ సెక్టార్లపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. చిరు వ్యాపారులు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన చేయూతను ఇస్తామని ప్రకటించారు. ఏడాదికి ఏడాదికి లక్ష్యాలను నిర్దేశించుకుని.. వాటిని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా తీర ప్రాంతాలను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ ఆధారిత నియోజకవర్గాలలో వ్యవసాయం, పరిశ్రమలు నెలకొల్పడంపై శ్రద్ధ పెడుతున్నామని అన్నారు. బ్యాంకుల నుంచి సబ్సిడీ రుణాలు ఇప్పించి.. వారు ఆర్థికంగా నిలబడేలా చేస్తామని తెలిపారు. రాష్ట్రంతో పాటు, ఇతర రాష్ట్రాల పారిశ్రామికవేత్తలు ఈ ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చేలా అనుమతులను సరళతరం చేస్తామని మంత్రి అన్నారు. మైనింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి.. అవసరమైన అనుమతులు ఇస్తామని అన్నారు. పర్యాటక ప్రదేశాల సందర్శనకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని.. అందుకే జిల్లాలో ఆయా ప్రదేశాలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసి ప్రజలు తిలకించేలా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తామన్నారు మంత్రి. కొండపల్లి బొమ్మల ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు కళాకారులను ప్రోత్సహిస్తామని అన్నారు. అమరావతి నుంచి అనేక ప్రధాన ప్రాంతాలకు వెళ్లేలా ప్రధాన రహదారులు అనుసంధానం చేస్తామన్నారు. త్వరలోనే ఎక్స్ ప్రెస్ హైవే కూడా వస్తున్న నేపథ్యంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్చలు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రతీ అంశాన్ని పరిగణలోకి తీసుకుని అన్ని విధాలా ఎన్టీఆర్ జిల్లాను అభివృద్ధి చేసేలా కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల వారీగా చర్చించామని.. తప్పకుండా త్వరలోనే ఫలితాలను అందరూ చూస్తారని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, ఎమ్మెల్యేలు, కలెక్టర్ లక్ష్మీశా తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట పట్టేందుకు సాయం

-మొదటిపేజీ తరువాయి

వ్యక్తికీ ఆపదలో అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు మంత్రి లోకేష్. రోజు కూలీ చేసుకుంటూ బతికే శ్రీకాంత్ తీవ్ర అనారోగ్యంతో మంచం పట్టడంతో వాళ్ల కుటుంబ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. చికిత్సకు రూ.9 లక్షల వరకూ ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పడంతో.. చివరి ప్రయత్నంగా తమ సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న శ్రీకాంత్‌తో పాటు, ఆయన తండ్రి కూడా అనారోగ్యంగా ఉన్నారని.. దయచేసి ఆదుకోవాలని ఎక్స్ వేదికగా ఓ యూజర్ చేసిన అభ్యర్థనకు చలించిపోయిన మంత్రి లోకేష్ స్పందించారు. వీలైనంత త్వరగా సాయం అందిస్తామని తెలిపారు.

## ఐదేళ్లు అరాచకాలు చేసి..
## ఇప్పుడు నీతులు చెబుతున్నారా?

-మొదటిపేజీ తరువాయి

క్లియర్‌గా ఉంటే తమకు ఎలాంటి సంబంధం లేదని జగన్ రెడ్డి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగయ్య మృతితో ఎలాంటి సంబంధం లేనప్పుడు కుటుంబాన్ని ఎందుకు పరామర్శించారని మంత్రి ప్రశ్నించారు. కక్షపూరిత రాజకీయాలకు జగన్ కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయారని విమర్శించారు.

## మళ్లీ వైసీపీ గూటికి విజయసాయి

**నెల్లూరు :** వైసీపీలోకి విజయసాయిరెడ్డి వస్తారా? అందుకు అవసరమైన చర్చలు సాగుతున్నాయా? జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసారా? విజయసాయిరెడ్డి సైతం మొగ్గు చూపారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇటీవల పార్టీ ముఖ్య నేత జగన్మోహన్ రెడ్డి వద్ద ఇదే విషయాన్ని ప్రస్తావించినట్లు తెలుస్తోంది. పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉందని.. విజయసాయి రెడ్డి లాంటి నేత ఉంటే బాగుంటుందని.. విజయసాయిరెడ్డిని పార్టీలోకి పెద్దమంటూ ఆయన ప్రతిపాదన పెట్టినట్లు సమాచారం. అయితే సాయి రెడ్డి వస్తే తనకు ఎటువంటి అభ్యంతరం లేదని జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లు ప్రచారం సాగుతోంది. ఒకవేళ విజయసాయిరెడ్డి వైసీపీలోకి వస్తే అది సంచలన అంశంగా మారనుంది.వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో విజయసాయి రెడ్డికి సుదీర్ఘ అనుబంధం ఉంది. ఆ కుటుంబ ఆడిటర్ గా ఉండే విజయసాయిరెడ్డి జగన్మోహన్ రెడ్డికి దగ్గరయ్యారు. ఆయన పరిశ్రమలకు సంబంధించి అన్ని కార్యకలాపాలను చూసుకునేవారు. అందులో భాగంగానే జగన్ పై వచ్చిన అవినీతి కేసుల్లో కూడా విజయసాయిరెడ్డి నిందితుడిగా మారారు. జగన్మోహన్ రెడ్డి తో పాటు 16 నెలల పాటు జైలు జీవితం కూడా అనుభవించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు, ఆ పార్టీ విస్తరణ, కేంద్ర పెద్దలతో సాన్నిహిత్యం, పార్టీని అధికారంలోకి తీసుకుని రావడం వెనుక విజయసాయిరెడ్డి కృషి ఉంది. అయితే 2024 ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత విజయసాయిరెడ్డి అనూహ్యంగా పార్టీకి గుడ్ బై చెప్పారు. అయినా సరే ఎక్కడా జగన్మోహన్ రెడ్డి పై వ్యతిరేకంగా మాట్లాడలేదు.వైయస్సార్ కాంగ్రెస్( పార్టీ సైతం విజయసాయి రెడ్డికి ఎనలేని ప్రాధాన్యం ఇచ్చింది. 2014లో 67 సీట్లతో గౌరవప్రదమైన ప్రతిపక్ష హోదాను దక్కించుకుంది. దీంతో తొలి రాజ్యసభ పదవిని దక్కించుకున్నారు విజయసాయిరెడ్డి. అది మొదలు కేంద్ర పెద్దలతో సాన్నిహిత్యం పెంచుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ తో పాటు జగన్మోహన్ రెడ్డి కోసం కేంద్ర పెద్దలకు సాగిలాలు పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా విజయసాయిరెడ్డి ప్రాధాన్యం పెరిగింది. పార్టీతో పాటు ప్రభుత్వంలో కీలకపాత్ర పోషించారు. అయితే అనూహ్యంగా సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర పెరిగి.. విజయసాయిరెడ్డి ప్రాధాన్యతను తగ్గించారు. ఒకానొక దశలో పార్టీకి గుడ్ బై చెబుతారన్న క్రమంలో మళ్లీ దగ్గరకు తీసుకుని నెల్లూరు పార్లమెంట్ సీటు ఇచ్చారు. అయితే అక్కడ విజయసాయి రెడ్డికి ఓటమి ఎదురైంది.ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత చాలా రకాల కేసులు విజయసాయిరెడ్డికి ఎదురయ్యాయి. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జగన్ చుట్టూ విజయసాయి రెడ్డికి వ్యతిరేకంగా కోటరి పెరిగింది. దీనిని తట్టుకోలేక పోయారు విజయసాయిరెడ్డి. ఒకవైపు కేసులు ఎదురు కావడం.. ఇంకోవైపు ప్రాధాన్యత తగ్గడంతో పార్టీకి గుడ్ బై చెప్పారు. ఇకనుంచి ఏ పార్టీలో చేరనని.. వ్యవసాయం చేసుకుంటానని చెప్పుకొచ్చారు. కానీ తరచూ రాజకీయ వ్యాఖ్యానాలు చేస్తూ.. తనలో ఇంకా రాజకీయ ఆసక్తి తగ్గలేదని సంకేతాలు పంపారు.తొలుత విజయసాయిరెడ్డి బిజెపిలో చేరుతారని పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది. కానీ అటువంటిదేమీ జరగలేదు. అయితే వైసిపి హయాంలో జరిగిన కేసులకు సంబంధించి వాంగ్మూలం ఇచ్చారు ప్రత్యేక దర్యాప్తు బృందం ఎదుట. దీనిపై జగన్మోహన్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు కూడా. అయినా సరే విజయసాయిరెడ్డి జగన్ విషయంలో ఎటువంటి విమర్శలు చేయలేదు. అయితే ఇప్పుడు విజయసాయిరెడ్డిని పార్టీలోకి తెస్తే బాగుంటుందన్న సీనియర్ నేతల అభిప్రాయాన్ని జగన్ ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విజయసాయిరెడ్డి తో వైసీపీ కీలక నేత చర్చలు జరుపుతున్నారని.. త్వరలో ఆయన రావడం ఖాయమని వైసిపిలో ప్రచారం జరుగుతుంది. ఒకవేళ ఆయన కానీ వైసీపీలోకి వస్తే ఇదో సంచలన అంశంగా మారే అవకాశం ఉంది.

## అందుబాటులోకి రైల్వే వన్ యాప్

**విజయవాడ :** రైలు ప్రయాణికుల కోసం రైల్వే శాఖ మరో యాప్ ను తీసుకువస్తోంది. ఇది సమగ్రమైన యాప్ అని, రైల్వేలకు సంబంధించిన అన్ని సేవలను ఇందులో పొందవచ్చని చెబుతోంది. దీని పేరు 'రైల్ వన్'. ఈ యాప్ ద్వారా టికెట్ బుకింగ్స్ నుంచి ఫుడ్ ఆర్డర్ ల వరకు వివిధ సేవలు పొందవచ్చు.భారతీయ రైల్వే జూలై 1, మంగళవారం రైలు ప్రయాణీకుల అన్ని సేవలనను అందించే ప్రత్యేకమైన వన్-స్టాప్ సొల్యూషన్ యాప్ 'రైల్ వన్' ను ప్రారంభించింది. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కొత్త సాఫ్ట్ వేర్ అప్లికేషన్ రైల్ వన్ ను ప్రారంభించారు. ఇది భారతీయ రైల్వేల కొరకు కీలక సమాచార వ్యవస్థలను అభివృద్ధి చేస్తుంది. అమలు చేస్తుంది. నిర్వహిస్తుంది.ఆండ్రాయిడ్, ఐఫోన్ యూజర్లకు అందుబాటు లో రైల్వేకు సంబంధించిన అన్ని సందేహాలు, ప్రయాణికుల అవసరాలకు వన్ స్టాప్ ప్లాట్ ఫామ్ గా ఉపయోగపడేలా ఈ కొత్త 'రైల్ వన్' యాప్ ను రూపొందించారు. బహుళ సేవలను ఒకే ఇంటర్ ఫేస్ లోకి అనుసంధానించడం ద్వారా ప్రయాణీకుల సౌకర్యాన్ని పెంచడం కూడా దీని లక్ష్యం.



# హీరో సుహాస్ 'ఓ భామ అయ్యో రామ' ట్రైలర్ విడుదల

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై 11న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రిలక్ రిలీజ్ కానుంది. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను శనివారం విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్‌ను గమనిస్తే.. ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్, హీరో, హీరోయిన్స్ ఎనర్జీ, ఇలా ఈతరం ప్రేక్షకులతో పాటు అన్ని వర్గాల వారిని అలరించే ఫుల్ ప్యాకేజీగా ఈ చిత్రాన్ని రూపొందించారని అర్థమవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ " ట్రైలర్ విడుదలైన కొద్ది సమయంలోనే మంచి స్పందన వస్తోంది. ట్రైలర్ చూసిన వారు ఈచిత్రం షూర్ షాట్ విజయం అంటుంటే ఆనందంగా ఉంది. క్యూట్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రత సన్నివేశం ఆడియన్స్‌ను ఎంటర్‌టైన్ చేస్తుంది. హీరో సుహాస్, మాళవిక మధ్య వచ్చే లవ్ సీన్స్ కూడా అలరించే విధంగా ఉంటాయి. సుహాస్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రమిది. తప్పకుండా ఈ చిత్రం అందరికి కొత్త అనుభూతినిస్తుంది. జూలై 11న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. పూర్తి ఎంటర్‌టైనింగ్‌గా రాబోతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకుంటుంది. తప్పకుండా నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉంది అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ ఇటీవల విడుదలైన ప్రతి ప్రమోషన్ కంటెంట్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఓ క్వాలిటీ సినిమాను ప్రేక్షకులకు ఇవ్వడానికి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మాత హరీష్ ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మించాడు. ప్రొడక్ట్ క్వాలిటీగా రావడానికి ఆయనే కారణం. మణికందన్ ఫోటోగ్రఫీతో ఈ సినిమాను చాలా కలర్‌ఫుల్‌గా మలిచాడు.రథన్ ఈ లవ్‌స్టోరీకి చాలా మంచి సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలో ఉన్న ఆరుపాటలు వేటికవే అనే విధంగా బ్యూటిఫుల్‌గా ఉంటాయి అన్నారు. ఈ చిత్రంలో ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ అతిథి పాత్రలో కనిపించబోతున్నాడు. మణికందన్ సినిమాటోగ్రఫీని అందిస్తున్న ఈ చిత్రానికి రథన్ సంగీతాన్నిసమాకూరుస్తున్నాడు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నాడు

# మళ్లీ వాయిదా పడిన అనుష్క 'ఘాటీ'.. ప్రకటించిన మేకర్స్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ఘాటీ' మరోసారి వాయిదా పడింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. సినిమా అనేది ఒక జీవనది లాంటిది. కొన్నిసార్లు ఉరకలు వేస్తుంది.. కొన్నిసార్లు లోతు పెంచుకోవడం కోసం ఆగుతుంది. ఘాటీ కేవలం ఒక సినిమా కాదు. అది పర్వతల ప్రతిధ్వనులు, అడవి గాలి, ప్రకృతి నుంచి చెక్కబడిన అద్భుతమైన కథ. ఈ సినిమాలోని ప్రతి ఫ్రేమ్ అద్భుతంగా మారడం కోసం, సినిమాను వాయిదా వేయాలని మేము నిర్ణయించుకున్నాము. సినిమాపై మీకున్న ప్రేమకు, మీ సహనానికి మా కృతజ్ఞతలు. అవుట్‌పుట్ అత్యుత్తమంగా వచ్చిన తర్వాతే సినిమాను విడుదల చేస్తామని అధికారికంగా ప్రకటిస్తున్నాము అంటూ టీమ్ ప్రకటించింది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క నటిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. యూవీ క్రియేషన్స్ సమర్పణలో, రాజీవ్ రెడ్డి, సాయిబాబా నిర్మిస్తున్న ఈ చిత్రం నుండి విడుదలైన గ్లింప్స్ ఇప్పటికే ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తాజా సమాచారం ప్రకారం, సినిమాకు సంబంధించిన సీజీ (కంప్యూటర్ గ్రాఫిక్స్) పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, విడుదల తేదీ లోపు అవి పూర్తయ్యే అవకాశం లేదని తెలుస్తోంది.





## శేఖర్ కమ్ముల ఫిమేల్ ఓరియంటెడ్ మూవీ..

# పవర్‌ఫుల్ పాత్రలో సమంత!

"శేఖర్ కమ్ములతో సినిమా చేయాలని ఉంది. హీరోయిన్లకు ఆయన మంచి పాత్రలు రాస్తారు" అన్నట్లుగా ఓ సందర్భంలో సమంత పేర్కొన్నారు. ఇప్పుడు ఆ సమయం ఆసన్నమైనట్లు తెలుస్తోంది. ఇటీవల నాగార్జున-ధనుష్‌లతో 'కుబేర' వంటి హిట్ మూవీ ఇచ్చిన శేఖర్ కమ్ముల తదుపరి ఒక ఫిమేల్ ఓరియంటెడ్ సినిమా చేయాలనుకుంటున్నారని సమాచారం. ఈ చిత్రంలో సమంత కథానాయికగా నటిస్తారనే టాక్ వినిపిస్తోంది. ఒక బలమైన అంశం చుట్టూ తిరిగే ఈ చిత్రంలో కథానాయిక పాత్ర చాలా వపర్‌ఫుల్‌గా ఉంటుందట. ఇదిలా ఉంటే నాని హీరోగా శేఖర్ కమ్ముల ఓ సినిమా చేయనున్నారనే వార్త వచ్చిన విషయం తెలిసిందే. "ఈ సినిమాకి సంబంధించిన చర్చ ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. పూర్తి స్క్రిప్ట్ రెడీ అయ్యాక ఈ సినిమా గురించిన వివరాలను షేర్ చేస్తాను" అని ఆ మధ్య శేఖర్ కమ్ముల స్పష్టం చేశారు. ఈలోపు సమంతతో ఆయన సినిమా చేయనున్నారనే వార్త తెరపైకి వచ్చింది. మరి... శేఖర్ కమ్ముల దర్శకత్వంలో నెక్స్ట్ రానున్న సినిమా ఏంటి? అది హీరో ఓరియంటెడ్ మూవీనా? లేక హీరోయిన్ ఓరియంటెడా? ఎవరు నటిస్తారు? అనేది తెలియాలంటే కొన్నాళ్లు వేచి చూడక తప్పదు.

# నా పెళ్లి గురించి మీకెందుకు: రెజీనా



ఈ తరం అమ్మాయిలు పెళ్లి కంటే కెరీర్‌పైనే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారన్నది కాదనలేని విషయం. ఇంతకు ముందు 16, 18 ఏళ్లకే అమ్మాయిలను పెళ్లీడుకొచ్చారనే వారు. ఇప్పుడు అంతా మారిపోయింది. 21 ఏళ్లు దాటిన తరువాతనే పెళ్లిపై ఆసక్తి చూపుతున్నారు. అయితే సినిమా రంగంలో అయితే 35 దాటిపోతోంది. చాలా మంది హీరోయిన్లు మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్స్‌గానే ఉంటున్నారు. అలాంటి వారిలో నటి రెజీనా ఒకరు. ఈమె బహుభాషా నటి. తమిళం, తెలుగు, కన్నడం భాషల్లో కథానాయకిగా నటించి పాపులర్ అయ్యారు. ముఖ్యంగా తమిళంలో 2005లో విడుదలైన కండనాళ్ మొదల్ చిత్రంతో ఎంట్రీ ఇచ్చారు. ఆ తరువాత నటించిన అసుర చిత్రం మంచి పేరు తెచ్చిపెట్టినా, శివకార్తీకేయన్‌కు జంటగా నటించిన కేడీబిల్లా కిల్లాడి రంగా చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్నారు. ఆ తరువాత తెలుగు, కన్నడం భాషల్లోనూ పలు విజయవంతమైన చిత్రాల్లో నటించారు. అయితే కొంత కాలంగా సరైన అవకాశాలు రావడం లేదనే చెప్పాలి. దీంతో ప్రత్యేక పాటల్లో నటించడంతోపాటు ప్రతినాయకి పాత్రల్లో నటించడానికి సై అన్నారు. అదే సమయంలో వెబ్ సిరీస్‌లోనూ నటించడం ప్రారంభించారు. ఇలా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటున్న రెజీనా చాలా బోల్డ్ నటి అనే ముద్ర వేసుకున్నారు. అందాలారబోతకు నో చెప్పని ఈ భామ వయసు 34 ఏళ్లు. ఈమె తమిళంలో చివరిగా నటించిన చిత్రం విడాముయర్చి. అందులో నెగిటీవ్ పాత్రలో నటించారు. కాగా ఇటీవల ఒక భేటీలో 34 ఏళ్లు వచ్చాయి. పెళ్లెప్పుడు చేసుకుంటారన్న ప్రశ్నకు ముక్కు సూటిగా బదులిచ్చిన రెజీనా పెళ్లెప్పుడు చేసుకుంటావని తన తల్లే అడగదని, మీరెందుకు అడుగుతున్నారు? మీకెందుకు అంత అక్కర అని చెప్పింది. అంతే కాకుండా తనతో ఎవరైనా సంబంధం పెట్టుకుంటే వారికే కష్టం అనీ, అందుకే ఫ్రెండ్‌షిపే బెటర్ ఈజీగా ఉంటుందని చెప్పారు. దీంతో నెటిజన్లు ఈ అమ్మడిపై రకరకాల ట్రోల్స్ చేస్తున్నారు.అసలు జీవితంలో పెళ్లి చేసుకుంటారా? లేక అవివాహితగానే ఉండిపోతారా? అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# హరిహర వీరమల్లు మూవీ థియేటర్‌లో అతడు రీరిలీజ్ ట్రైలర్



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు బర్త్ డే వస్తుందంటే ఎలాంటి హంగామా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వారం ముందు నుండే అభిమానులు ఏర్పాట్లలో ఉంటారు. ఈ సారి మహేష్ బాబు బర్త్ డే సందర్భంగా మహేష్ బాబు నటించిన అతడు చిత్రం విడుదల చేయబోతున్నారు. ఆగస్టు 9 సూపర్ స్టార్ బర్త్ డే కావడంతో అభిమానులకు ఈ సినిమాతో మంచి వినోదం పంచేందుకు సిద్ధమయ్యారు. అయితే చిత్ర 4%ఖ% ట్రైలర్‌ని హరిహర వీరమల్లు మూవీ ఇంటర్వెల్ సమయంలో విడుదల చేయనున్నట్టు తెలుస్తుంది. దీంతో ఇద్దరు హీరోల అభిమానులకి పసందైన వినోదం అందనుంది. కాగా, హరిహర వీరమల్లు చిత్రం జూలై 24న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న విషయం విదితమే. మరోవైపు మహేష్ బాబు పుట్టిన రోజు సందర్బంగా ప్రముఖ దర్శకుడు రాజమౌళి తమ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ కూడా విడుదల చేయాలని సన్నాహాలు చేస్తున్నారు. ఈ గ్లింప్స్ విడుదలైతే, అభిమానుల ఆనందానికి హద్దులు ఉండవు. తొలిసారి మహేష్ బాబు పాన్ ఇండియా ప్రాజెక్ట్ చేస్తుండగా, ఈ చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే మూవీకి సంబంధించి రెండు షెడ్యూల్స్ పూర్తి చేశారు. త్వరలో చిత్ర బృందం కెన్యా షెడ్యూల్ ప్లాన్ చేసింది. ఈ షెడ్యూల్‌లో ప్రియాంక చోప్రా, మహేష్ బాబుతో పాటు ఇతర కీలక నటులపై సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. అయితే మహేష్ బాబు పుట్టిన రోజు సెలెబ్రేషన్లు ఈ సారి ప్రత్యేకమైన రీతిలో జరుగనున్నాయి, దానికి తోడు మైత్రీ మూవీ మేకర్స్, ఇతర సినీ ప్రొడక్షన్ హౌజెస్ కూడా తమ కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన అప్‌డేట్స్ ఇవ్వనున్నాయి. దాంతో ఫ్యాన్స్ అంతా మహేష్ బాబు అభిమానులు ఆగస్ట్ 9 ఎప్పుడు వస్తుందా అని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులని పలకరించారు. ఈ చిత్రం ఓ మోస్తరు విజయం సాధించింది. ఇప్పుడు ఫ్యాన్స్ అంతా కూడా రాజమౌళి ప్రాజెక్ట్‌పైనే హోప్స్ పెట్టుకున్నారు. ఈ చిత్రంతో మహేష్ ఇమేజ్ హాలీవుడ్ స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నారు.

# సిపిఐ మండల నియోజకవర్గ మహాసభలు

**స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్**

శ్రీకాళహస్తి రూరల్ మండలం, ముళ్ళపూడి (శనివారం): సిపిఐ వందేళ్ళ చరిత్రను, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాల ఆవశ్యకతను సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి అన్నారు. శనివారం సాయంత్రం 4 గంటలకు ముళ్ళపూడి శాఖ మహాసభ బత్తెమ్మ అధ్యక్షతన జరిగింది.

ముఖ్య అంశాలు: సిపిఐ శత వార్షికోత్సవాలు: సిపిఐ వందేళ్ళ చరిత్రను, త్యాగాలను, బలిదానాలను, పోరాటాలను కొనియాడారు. అన్ని శాఖలలో వంద జెండాలు నాటి ఉత్సవాలు జరపాలని పిలుపునిచ్చారు.

స్మార్ట్ మీటర్ల వ్యతిరేకత: ఆదాని ఒప్పందంతో స్మార్ట్ మీటర్లు పెట్టి పేద ప్రజలను దోచుకుంటున్నారని, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు స్వచ్ఛందంగా మీటర్లని బిగించకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ముండ్లపూడి గ్రామ సమస్యలు: ముండ్లపూడి గ్రామంలో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ఇంటి స్థలాలు లేని పేదలకు మూడు సెంట్ల భూమి, 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సూపర్ స్టిక్స్ పథకాలు అన్ని ముండ్లపూడి ఎస్టీ కాలనీకి వచ్చేలా చూడాలని కోరారు.



ఉపస్థితులు: పి. మురళి (సిపిఐ జిల్లా కార్యదర్శి) జనమాల గురవయ్య (శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి) మించుల శివకుమార్ (రూరల్ కార్యదర్శి) చారులత (ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు) తొట్టంబేడు మండల కార్యదర్శి శ్రీనివాసులు సి. బత్తెమ్మ (ముళ్ళపూడి ఎస్టీ కాలనీ శాఖ కార్యదర్శి) వెంకటమ్మ, చెంచమ్మ, కాంతమ్మ, కన్నయ్య, సుబ్బయ్య, విజయ, ఈశ్వరమ్మ తదితరులు.

# బంగారుపాళ్యం జగన్ మోహన్ రెడ్డి మామిడి ధర్నాను విజయవంతం చేయండి

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జులై 5**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డునందు ఈనెల 9 వ తేదిన మామిడి రైతుల కోసం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ వద్ద ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని పెద్ద రెడ్డి రామచంద్ర రెడ్డి శనివారం బంగారుపాలెం మండల కేంద్రంలోని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.బి.కుమార్ రాజా స్వగృహం నందు నిర్వహించిన పత్రికా సమావేశంలో అయన కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి రైతుల పక్షాన నిలబడి బంగారుపాళ్యం మార్కెట్ యార్డు వద్ద పోరాటం చేసి మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు వస్తున్న మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సభకు జిల్లా లోని మామిడి రైతులు వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు ఈ సందర్భంగా పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో రైతులకు ఏ పంట పెట్టిన పెట్టుబడులు రాకుండా రైతన్నలు వ్యవసాయం చేయడం మానేస్తున్నారని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా లోని మామిడి రైతులకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని

ర్యాంపుల్లో కిలో మామిడి రెండు రూపాయలకే కొంటుంటే చోద్యం చూస్తున్నారని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా అధికారులు మాటలకే పరిమితమైనరాని పక్క రాష్ట్రం కర్ణాటక లో ముఖ్య మంత్రి కేంద్రం తో మాట్లాడి కిలో మామిడి ధర 16 రూపాయలకు కొంటుంటే రాష్ట్ర ముఖ్య మంత్రి 4 రూపాయలు ఇస్తున్నారని ప్రచారం చేయడం సిగ్గుచేటని కూటమి ప్రభుత్వం కేంద్రం తో మాట్లాడి మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనిగడిచిన వైసిపీ ప్రభుత్వంలో కిలో మామిడి ధర 120 రూపాయలు ఎన్నడు లేని విదంగా అమ్ముడు పోయిందని జగన్ మోహన్ రెడ్డి వల్ల పల్పు అమ్మకండ నిలిచి పోయిందని అనడం తగదని ఎంపీ ఎమ్మెల్యే లు తిరుమల దేవస్థానానికి పల్పు అందించాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు విన్న వించిన ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సొంత జిల్లాలోని మామిడి రైతుల ఆవేదన వినిపించలేదా అని జిల్లాలో ఎరువులు లేక రైతులు పక్క రాష్ట్రాలకు పోతున్నారని మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేంతవరకు వైసిపీ ప్రభుత్వం పోరాడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రెడ్డెప్ప, పూతలపట్టు నియోజకవర్గం వైఎస్సార్ పార్టీ ఇంచార్జి సునీల్ కుమార్,మాజీ ఎమ్మెల్యే లలితకుమారి,ఎంపీపీ అమరావతి,మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి,శిరీష్ రెడ్డి,నారే సోమశేఖర్, బంగారుపాళ్యం మేజర్ పంచాయతీ సర్పంచ్ ఉమాదేవి కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ కామరాజు,పాలక్షి రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,శరత్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి,మొగిలిశ్వర, ఎల్లప్ప,గౌహతి సుబ్బారెడ్డి,కావలి శ్రీనివాసులు, నియోజకవర్గంలోని మండల కన్వీనర్లు వైకాపా నాయకులు కార్యకర్తలు, మామిడి రైతులు పాల్గొన్నారు



## ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై శ్రీకాళహస్తిలో జాతీయ న్యాయ విజ్ఞాన సదస్సు



**స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్ తేదీ: 2025 జులై 5**

స్థలం: శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జి కోర్టు ఆవరణ2025 జులై 5న శ్రీకాళహస్తిలోని 12వ అదనపు జిల్లా జడ్జి కోర్టు ఆవరణలో జాతీయ న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై విస్తృతంగా చర్చించారు. శ్రీకాళహస్తి ఏఏవో శ్రీ నాగేశ్వరరావు ఈ పథకం యొక్క లక్ష్యాలు మరియు ప్రయోజనాలను వివరించారు.

పథకం యొక్క ముఖ్యాంశాలు: సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు: ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ ఆదా. ప్రభుత్వ రాయితీలు: కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలు.

పర్యావరణ పరిరక్షణ: పర్యావరణానికి మేలు చేకూర్చడం. ఆర్థిక లబ్ధి: విద్యుత్ బిల్లులు తగ్గించుకోవడం ద్వారా ఆర్థికంగా లబ్ది పొందడం. మిగులు విద్యుత్ అమ్మకం: ఉత్పత్తి అయిన మిగులు విద్యుత్తును ప్రభుత్వానికి అమ్మే అవకాశం.

సదస్సులో చర్చించిన అంశాలు: సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మరియు నిర్వహణ. ప్రభుత్వ రాయితీలను పొందే విధానం. గృహ విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా తీర్చడం.సదస్సులో పాల్గొన్నవారు: జిల్లా జడ్జి సీనియర్ సివిల్ జడ్జి అదనపు జూనియర్ జడ్జి కోర్టు సిబ్బంది న్యాయవాదులు బ్యాంకు, ఆరోగ్య, మరియు విద్యుత్ శాఖల సిబ్బంది సోలార్ సంస్థ ప్రతినిధి శ్రీ దిలీప్ఈ పథకం ద్వారా గృహ విద్యుత్ అవసరాలను తీర్చడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటం, ఆర్థికంగా లబ్ది పొందడం, మరియు మిగులు విద్యుత్తును ప్రభుత్వానికి అమ్మి అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని సదస్సులో అధికారులు తెలియజేశారు.

## మాజీ సమితి అధ్యక్షులు తులసిరెడ్డి ని పరామర్శించిన పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జులై 5**



బంగారుపాళ్యం మండల పరిధిలోని మాజీ సమితి అధ్యక్షులు మాజీ సర్పంచ్ తులసి రామకృష్ణారెడ్డి ఇటీవల గుండె జబ్బు తో చికిత్స పొందుతున్న ఆయనను వైఎస్సార్ పార్టీ నాయకుడు పెద్దారెడ్డి రామచంద్రారెడ్డి తులసి రెడ్డి స్వగృహం మొగిలి వెంకటగిరి నందు పరామర్శించి తులసి రెడ్డి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు

## లబ్దిదారులకు సీయం సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను పంపిణి చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.



**పోలవరం స్వర్ణ సాగరం**


బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక సహకారం గా సీయం సహాయ నిధి ఎంతగానో తోడ్పాతుందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. శనివారం బర్రింకలపాడు క్యాంపు కార్యాలయం లో లబ్ధిదారులకు సీయం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.బడుగు బలహీన వర్గాల కు ఎన్డీఏ ప్రభుత్వం ఆపన్న హస్తంగా నిలుస్తోందని,

ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదప్రజల సహాయార్థం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సహృదయంతో బాధితుల కోసం సహాయ నిధులు విడుదల చేయటం ఆనందదాయకమన్నారు. పేద ప్రజల ఆరోగ్య విషయం పట్ల శ్రద్ధ చూపించే ఏకైక ప్రభుత్వం అది కూటమి ప్రభుత్వం మాత్రమే అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 7నఒంగోలు మాదిగ మహామేళ జయప్రదం చేయాలి

### ఎమ్మార్పీఎస్ నేతల విజ్ఞప్తి

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం జులై 5**



ఈనెల 7వ తేదీ ఒంగోలు లో ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మన్న మాదిగ ఆదేశాలతో నిర్వహించే మాదిగ మహామేళాను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నేతలు విజ్ఞప్తి చేశారు. శనివారం కోడూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇండ్ల సుధాకర్ మాదిగ జిల్లా కో కన్వీనర్ చెరుకూరు సూలాం మాదిగ పెంచలయ్య మాదిగ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహా మేళాలో కేంద్ర రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నేతలు ప్రధాన సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వానికి విన్నవించే క్రమంలో సందేశాలు అందిస్తారని తెలిపారు.

తిరుపతి


చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

## తాతపూడి వారి పుష్పాలంకరణలో పాల్గొన్న సర్పంచ్ సురేష్ బాబు

**కనిగిరి స్వర్ణ సాగరం జులై 05**



వెలిగండ్ల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాతపూడి నాని తమ్ముడు తాతపూడి వినయ్ కుమార్ కుమార్తె క్రిస్టియన్ సిప్లా పుష్పలంకరణ వేడుకల్లో వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదించ్చారు.ఈ కార్యక్ర మంలో రాళ్లపల్లి సర్పంచ్ గోన జేమ్స్,తాతపూడి శ్యామ్,ఎమ్మార్పీఎస్ నాయకులు,గూడూరు శేఖర్,జటికే డేనియ ల్,పల్లె పోగు యోహాన్ వెలిగండ్ల మండల ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నరు.

## వైసిపి మాజీ సర్పంచ్ చంద్రారెడ్డిని పరామర్శించిన గౌహతి సుబ్బారెడ్డి

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జులై 5**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని గుండ్లకట్టమంచి పంచాయితీ,గుండ్లకట్టమంచి మాజీ సర్పంచ్ వైకాపా నాయకుడు చంద్రారెడ్డి గత ఆరు నెలల క్రితం ద్విచక్రవాహన ప్రమాదంలో గాయపడ్డ చంద్రారెడ్డిని శనివారం పూతలపట్టు వైయస్సార్సీపి నాయకురాలు జిల్లా మహిళా కార్యదర్శి గౌహతి సుబ్బారెడ్డి పరామర్శించారు. వైయస్సార్సీపి పార్టీ ఎప్పుడూ అండదండగా నిలుస్తుందని చంద్రారెడ్డికి, గౌహతి సుబ్బారెడ్డి మనోధైర్యాన్ని నింపారు

## “పేడూరుసొసైటీలో 103 అంతర్జాతీయ సహకార దినోత్సవం”



**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 5**

మండలంలోని పేడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో శనివారం 103 వసహకార దినోత్సవంఅధికార పర్సన్ ఇంచార్జ్ పి ఎల్ పి బి ప్రకాష్ జెండా ఆవిష్కరించారు ఆవిష్కరించారు.సహకార గీతం అనంతరంప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా సహకార సంఘ చట్టాలు సభ్యులు పొందు వివిధ రకాల సేవలు రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో సీఈవో పివి రమణమూర్తి సభ్యులుసిబ్బంది రైతు సోదరులు పాల్గొన్నారు

## మద్దిపాటి చొరవతో దేవరపల్లిలో కోటి రూపాయలతో సరికొత్త ఆస్పత్రి నిర్మాణానికి శ్రీకారం



**దేవరపల్లి స్వర్ణసాగరం**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన, పీ4 కార్యక్రమం పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా సాగుతోంది. అదే దిశగా నేను కూడా దేవరపల్లి మండలంలో గత కొంత కాలంగా నలుగుతున్న ప్రభుత్వ ఆస్పత్రిని పునర్నిర్మించాలనే నా సంకల్పాన్ని నెరవేర్చేందుకు పరమేశు బయోటెక్ లిమిటెడ్ సంస్థ ముందుకు వచ్చింది. సంస్థ సీఎస్ఆర్ నిధుల నుంచి, కోటి రూపాయల విరాళంతో కొత్త ఆస్పత్రి నిర్మించేందుకు ఒప్పుకుంది. ఆస్పత్రి స్థలాన్ని కూడా దేవరపల్లిలోనే ఉన్న ప్రస్తుత పీహెచ్‌సీ పక్కన ఏర్పాటు చేయబోతున్నాం,అన్ని ఈ మేరకు సంస్థ ఎండీ తో కలిసి తూర్పు గోదావరి కలెక్టర్ ప్రశాంతి ని కలిసి ప్రణాళికను వివరించాం. కలెక్టర్ కూడా ఈ మంచి పనిని అభినందిస్తూ పూర్తిగా మద్దతు ఇచ్చారు.త్వరలోనే దేవరపల్లి ప్రజలకు మంచి వైద్యసదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి,ఈ సందర్భంగా పీ4 కార్యక్రమాన్ని రూపుదిద్దిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆస్పత్రి నిర్మాణానికి సహకరించిన పరమేశు బయోటెక్ వారికి ధన్యవాదాలు తెలియజేసారు.

# అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.



కన్నాపురం స్వర్ణ సాగరం

కొయ్యలగూడెం మండలంలోని కన్నాపురం గ్రామంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా, ఎమ్మెల్యే అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం, ఆయన ప్రసంగిస్తూ అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రను, ఆయన త్యాగ స్ఫూర్తిని, మరియు ఆజాదీ కోసం చేసిన పోరాటాన్ని ప్రజలకు గుర్తు చేశారు.అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య సమరయోధుడిగా గిరిజనుల హక్కుల కోసం చేసిన పోరాటం, త్యాగాలు ఇప్పటి యువతకు ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే తెలిపారు.గిరిజనులు తమ చరిత్రను, వారసత్వాన్ని గర్వంగా భావించాలన్నారు.ఈ వేడుకలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గిరిజన సంఘాల నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐటీడీఏ కేఆర్ పురం లో ఏడు మండలాల అధికారులతో వికసిత్ స్వచ్ఛంద్రా విజన్ 2047 పై సమీక్ష సమావేశం



పోలవరం స్వర్ణసాగరం

ఏలూరు జిల్లా కె. ఆర్ పురం ఐటిడిఏ లో పోలవరం నియోజకవర్గం లోని 7 మండలాల అధికారులతో వికసిత్ స్వచ్ఛంద్రా విజన్ 2047 పై పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. 7 మండలాల అభివృద్ధి పై చర్చించారు. వీటిలో మండలాల సమస్యలు, పరిష్కారాలు స్థానిక అవసరాలకు ప్రణాళిక ముందుకు తీసుకువెళ్ళాలన్నారు, ఉపాధికి సమబందించి అవకాశలు వచ్చేలా అంశాలను పొందుపరిచ్చాలన్నారు. ప్రధానంగా వ్యవసాయానికి సమబందించి పంటల సమస్యలు వీటికి సైన్స్ ల్యాబులు నిర్మించి రైతులను తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చేలా శిక్షణ, ప్రోడక్షన్ ఇచ్చే విధంగా ముందుకు సాగాలని, అలాగే చేనేత పనులు అభివృద్ధి చేయాలన్నారు.వేస్ట్ మేనేజమెంట్ కి సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సోలార్ ప్యానల్స్ లో, సోలార్ బోర్స్ ని రైతులకు అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బాలరాజు అన్నారు. ఈ కార్యక్రమం లో 7 మండలాల అధికారులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్త బాలకృష్ణ ఆచారి కుమార్తె మిధున శ్రీ జన్మదిన వేడుకలు



ఏర్పేడు- స్వర్ణ సాగరం జూలై 5

మండలంలోని పల్లం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మాధవరం బాలకృష్ణ ఆచారి కుమార్తె మిధున శ్రీ జన్మదిన వేడుకలు శనివారం బంధుమిత్రుల మధ్య ఘనంగా నిర్వహించికుమార్తెను ఆశీర్వదించారు.ఈ జన్మ దిన కార్యక్రమంలో కుటుంబీకులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి తమ జీవితాలు అంకితం

## నిడిముసిలిమెగా వైద్య శిబిరం

## సందర్భంగాసర్పంచ్ దువ్వూరు పావని మధు రెడ్డి

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూలై 5




నిడి ముసిలి గ్రామ అభివృద్ధికి సర్పంచ్ దువ్వూరుపావని ఆమె భర్త మధుసూధన రెడ్డి స్పష్టం చేశారు.శనివారం గ్రామంలోనిప్రభుత్వ పాఠశాలలో సి.హెచ్.ఎం మినిస్ట్రీ మెగా ఫ్రీ మెడికల్ క్యాంప్ నిర్వహించారుఈ సందర్భంగా 500 మంది కి అవసరమైన చికిత్సలు అందజేశారుఈ శిబిరానికి అవసరమైన వసతులు సర్పంచ్ దంపతులుఅ ందజేశారు500 మంది వివిధ రకాల వ్యాధులకు అవసరమైన చికిత్సలు వైద్యులుఅందించారుఈ సందర్భంగా మధు సూధనరెడ్డి మాట్లాడుతూమానవసేవే మాధవ సేవ అనిఅందరూ ఆరోగ్యంగా సురక్షితంగాఉండాలన్న ఆలోచనతో వైద్య శిబిరాలతో పాటు ఇతర సేవా కార్యక్రమాలుతాము నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రధానంగా గ్రామ సమస్యలు పరిష్కరించడంలో కోవూరుశాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంపూర్ణ సహకారంతో ముందుకు పోతున్నట్లు తెలిపారు.మెడికల్ క్యాంప్ నిర్వహకులను సర్పంచ్ దంపతులు ఘనంగా సన్మానించారు వారి సేవలను కొనియాడారు.ఈ శిబిరంలో డాక్టర్ రెవరెండ్ షిబాలి వింగ్ స్టన్ మేరీ అన్ని శోభ వాలే తోపాటు వైద్యులుడాక్టర్ మంజులమ్మ డాక్టర్ తులసిరామ్ వి ఎం సి గ్ధడాక్టర్జెజయరాం స్థానిక నేతలు గ్రామస్తులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.సేవా కార్యక్రమాలలో తన వంతు కృషి చేస్తున్న సర్పంచ్ దంపతులను గ్రామస్తులు కొనియాడుతున్నారు

# రోడ్డు ప్రమాద క్షతగాత్రులను యాజమాన్యమే ఆదుకోవాలి

## మృతులకు కోటి, గాయపడిన వాళ్ళకి 50లక్షలు డిమాండ్ చేసిన సీఐటీయూ

రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 05







రేణిగుంట మండలం నారాయణ కాలేజీకి ఎదురుగా ఉదయం అమర్ రాజా బస్సు రోడ్డు పై ఆగి ఉన్న లారీని ఢీకొన్న సంఘటన చోటు చేసుకొంది. ఈ విషయమై సిఐటియు మండల అధ్యక్షుడు కాంజేరి సెల్వరాజు సల్వరాజు మాట్లాడుతూ ఈ ప్రమాదంలో గాయపడిన మహిళా కార్మికులకు చనిపోయిన కార్మికులకు కోటి రూపాయలు చొప్పున నష్టపరిహారం వాళ్ళ కుటుంబానికి అందించాలని గాయపడిన వారికి 50 లక్షల రూపాయలు బాధ్యులకు ఇవ్వాలని వైద్య ఖర్చులు అమర్ రాజా కంపెనీ భరించాలని డిమాండ్ చేశారు ఈ ప్రమాదానికి కారణమైన యాజమాన్యం నిర్లక్ష్యం డ్రైవర్ల పై ఒత్తిడి ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయకుండా అమర్ రాజా కంపెనీ 12 గంటలకు పనితనాన్ని అమలు చేస్తుంది కార్మికులకు డ్రైవర్లకు నిద్ర లేకుండా ఇబ్బందుల పాలవుతున్నారు. ఈ కారణాలవల్ల ఈ ప్రమాదాన్ని జరిగిందని తెలియజేశారు బిల్డింగ్ వర్కర్స్ మండల ఉపాధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ కార్మికులకి కనీస వసతులు కల్పించకుండా కార్మికుల పక్షాన నిర్లక్ష్యం వహిస్తూ వివరిస్తున్నటువంటి యాజమాన్యం కార్మికులకు 26 వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు మహిళా శ్రామిక నాయకు రాలు సత్య శ్రీ మాట్లాడుతూ మహిళలకి డ్యూటీ టైం లో మహిళలకు పర్సనల్ ప్రాబ్లమ్ వస్తే ఆ రోజులు లివ్ ప్రకటించాలని ఆరోజు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో యూనియన్ నాయకులు దీపం మాట్లాడుతూ మహిళా కార్మికుల చేత ఓటీ చేయించుకుంటూ రాత్రి టైం లో డ్యూటీలు దిగి వస్తున్నటువంటి మహిళా కార్మికులకి భద్రత లేకుండా పోతుంది మహిళా కార్మికుల పైన అనేక దాడులు జరుగుతున్నాయి. వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకొని ఆయా కంపెనీ పనిచేస్తున్నటువంటి మహిళా కార్మికు లకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమా ండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్య క్షులు, కాంజేరి సెల్వరాజు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల ఉపాధ్యక్షుడు, పండ్ల రాజశేఖర్, శ్రామిక మహిళ నాయకులు, సత్య శ్రీ, ఆటో యూనియన్ నాయకులు, పాతిపాటి దీప, సీనియర్ నాయ కులు శివానందం, మహిళ నాయకులు, ఈశ్వరి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతల మృతులకుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ప్రసన్న

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూన్ 5



మండలం లోని నిడిముసిలి నాగరాజుతోపుకు చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు జడపల్లి సుబ్బరామయ్య అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కోవూరు మాజీ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి శనివారంమృతుని స్వగృహంలో వారి చిత్రపటానికినివాళులర్పించారు కుటుంబీకులకు సానుభూతి ధైర్యం కల్పించారు.అనంతరం జంగం వాని దొరువుసీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది శిరంనవీన్ కుమార్ తండ్రి నారయ్య అనారోగ్యంతో మృతి చెందడం తో వారి గృహంలో చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఇదే గ్రామంలో తపాలా శాఖలో విధులు నిర్వహిస్తున్న శిరంషారోన్ నిస్సి ఆత్మహత్య చేసుకోవడంతో ఆమెకు నివాళు లర్పించి కుటుంబ సభ్యులనుఓదార్చారు

మొత్తం మీద తమ పార్టీకి చెందిన సీనియర్ కార్యకర్తలనుపరామర్శించడం ఆయన అభిమానాని కినిదర్శనంగా భావిస్తున్నారుఈ పరామర్శలో జొన్నవాడ దేవస్థానం చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డివైసీపీ నేతలు కొండ్లపూడి శ్రీనివాస్ రెడ్డి షేక్ షబ్బీర్ స్థానిక నాయకులు ఉన్నారు

# వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు సబ్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు





వెంకటగిరి జూలై :5, స్వర్ణ సాగరం

వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలుతప్పవని వెంకటగిరి సబ్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు తెలిపారు. శనివారం సాయంత్రం వెంకటగిరి పాత బస్టాండ్ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించారు సరైన పత్రాలు లేని వాహనాలకు చలనాలు విధించారు ఈ సందర్భంగా ఎస్ఐ ఏడుకొండలు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కానిపాక స్వామివారిని దర్శించుకున్న అనంతపురం జిల్లా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



కాణిపాకం, జులై 5 స్వర్ణ సాగరం

కాణిపాక స్వామివారిని దర్శించుకున్న అనంతపురం జిల్లా రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీత. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న అనంతపురం జిల్లా రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత , మరియు వారి తనయుడు పరిటాల శ్రీరామ్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 6 నజూలోసిస్ డే ఉచిత రాబిస్ వ్యాధి నిరోధక టీకాలు

ఇందుకూరుపేట స్వర్ణసాగరం జూలై 5

ప్రపంచ జూలోసిస్ డే సందర్భంగా 6ఆదివారంప్రాంతీయ పశు వైద్యశాల ఇందుకూరుపేటలో ఉదయం 9 గంటల నుంచి పెంపుడు కుక్కలకు మరియు వీధి కుక్కలకు ఉచిత రాబిస్ వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి మురళీకృష్ణతెలిపారు రైతులకు జూనోటిక్ వ్యాధులపై అవగాహన కల్పిస్తారన్నారు కావున పెంపుడు కుక్కల యజమానులు అందరూ అవా కాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు

# ఏ బి సి గుజ్జు పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం పై చర్యలు తీసుకోండి..





## -కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డి రమేష్ బాబు

శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం:(జులై 5)

ఏపీ పి సి సి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ ఆదేశాల మేరకు, కార్వేటినగరం మండలం అన్నూరు వద్దగల ఏ బి సి గుజ్జు పరిశ్రమ వద్ద మామిడి రైతులు ఎదుర్కొంటు న్నటువంటి ఇబ్బందులు , అదేవిధంగా కొందరు బ్రోకర్లు ఫ్యాక్టరీ యాజమాన్యంతో కలిసి నకిలీ టోకెన్లు సృష్టించి అడ్డదారిలో అక్రమంగా మామిడి సరఫరా చేస్తున్నటువంటి దోపిడి వ్యవస్థ బట్టబయలైన విషయాన్ని చిత్తూరు జిల్లా కలెక్టర్ కు దృష్టికి జిల్లా అధ్యక్షులు పోటుగారి భాస్కర్, గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇంచార్జీ డి రమేష్ బాబు వినతి పత్రం అందజేశారు. వెంటనే కలెక్టర్ స్పందించి వెంటనే ఏబీసీ ఫ్రూట్ యాజమాన్యం, నకిలీ టోకన్లతో వ్యాపారం చేసిన దళారుల మీద కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా నిజమైన రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా కలెక్టర్ వారికి కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాణిపాకం గ్రామంలో సుపరిపాలనతో తొలి అడుగుతో ఇంటింటి పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

## ఇంటింటికి వెళ్ళి ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేసి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించిన ఎమ్మెల్యే

## ప్రజా క్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్





ఐరాల, జులై 5 స్వర్ణ సాగరం

ఐరాల మండలం, కాణిపాకం గ్రామంలో సుపరిపాలనతో తొలి అడుగు ఇంటింటి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ప్రజలు అపార ఆదరణ చూపుతున్నారు. శనివారం సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నాల్గోవ రోజు కాణిపాకం పంచాయతీకి విచ్చేసిన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ప్రజలు కర్పూర నీరాజనాలు అందిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం కాణిపాకం గ్రామంలో మండల నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి ప్రజల యోగ క్షేమాలు తెలుసుకుని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది కాలంలో పూతలపట్టు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరిస్తూ, వాటికి సంబంధించిన కరపత్రాలను పంచారు. అదే విధంగా స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని తక్షణనమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 80 శాతం ఇప్పటికే నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ వాటిని పరిష్కరిస్తూ ప్రజల క్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, ఐరాల మండలం జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు,పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ అధ్యక్షులు గిరిధర్ బాబు, తవణంపల్లె మండల అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్ నాయుడు, కాణిపాకం మాజీ ఛైర్మన్ మణినాయుడు, మాజీ జెడ్పీటీసీ లతా బాబునాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, నాయకులు మేదర్లమిట్ట మోహన్ నాయుడు, హేమాద్రి నాయుడు, నరసింహులు, మరియు మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాత్రి ఐరాల ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు ఐరాల్లో నిర్వహిస్తున్న మొహరం కార్యక్రమంలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలిగిరి మురళీమోహన్, ఐరాల మండలం మండల అధ్యక్షుడు జి హరిబాబు నాయుడు, జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు వి గిరిధర్ బాబు, దేవాజి, తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



పూతలపట్టు, జులై 5 స్వర్ణ సాగరం

పూతలపట్టు మండలం, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు. పూతలపట్టు నియోజకవర్గం లోని కమ్మ గుట్టపల్లి గ్రామంలో వెలసిన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శనివారం గ్రామస్తుల ఆధ్వర్యంలో స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి కాణిపాకం ఆలయ మాజీ ఛైర్మన్ మనీ నాయుడు, కుటుంబ సభ్యులతో హాజరై స్వామి వారి ఆలయంలో పూజా కార్యక్రమానికి పూజా సామాగ్రి అందజేశారు, వారికి ఆలయ ధర్మకర్త జయబాబు, మరియు వసంత నాయుడు, సోమశేఖర్ నాయుడు, కార్తికేయ చౌదరి, మోహన్ నాయుడు, నారాయణస్వామి నాయుడు, ఐరాల మండలం మాజీ సింగల్ విండో అధ్యక్షుడు శేషాద్రి నాయుడు, మరియు గ్రామస్తులు, అందరూ కలిసి వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఆయన నందు టీచర్ మునేంద్ర చిత్తూర్ రూరల్, తబలా భాష వారి ఆధ్వర్యంలో భజన కీర్తనలు ఆలపించారు, చిత్తూరు శిరిడి సాయిబాబా జీకే నగర్ భజన మందిర్ వారి ఆధ్వర్యంలో, పరిసర ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదన్న స్వీకరించారు.

# కాణిపాక స్వామి వారిని దర్శించుకున్న వాణిజ్య శాఖ కార్యదర్శి చిరంజీవి చౌదరి



కాణిపాకం, జులై 5 స్వర్ణ సాగరం

కాణిపాకం స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ ప్రోసెసింగ్ పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ కార్యదర్శి చిరంజీవి చౌదరి. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, మరియు వాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ చిరంజీవి చౌదరి , ఐ ఎఫ్ ఎస్సి స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, పాల్గొన్నారు.

# ఏడాది కే..స్వర్ణ యుగం పాలన తెచ్చిన ఘనత సిఎం చంద్రబాబు కే సాధ్యం





## -ఇంటింటికీ టిడిపి కార్యక్రమంలో

## .-మార్కెట్ కమిటీ చైర్మన్ జయంతి గుండయ్య

శ్రీ రంగరాజపురం :స్వర్ణ సాగరం: (జూలై 5)



ఏడాది కాలంలోనే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను సుపరిచితంగా అమలుపరచడమే కాకుండా,సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో సిఎం చంద్ర బాబు నాయుడు కే సాధ్యమైందని మార్కెట్ కమిటీ చైర్మన్ జయంతి గుండయ్య తెలిపారు.ఎస్ ఆర్ పురం మండలం శెట్టివా నత్త పంచాయతీలో శనివారం సుపరిపాలన పై ఇంటింటికీ ప్రచార కార్యక్రమం మండల అధ్యక్షుడు గంధమనేని జయ శంకర్ నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరమైన సందర్భంగా పంచాయతీలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నామన్నారు. ఇకనుండి మరో నాలుగేళ్ల కాలంలో రాష్ట్రంలో స్వర్ణ యుగం పాలన చూస్తామన్నారు . జిల్లా నాయకుడు రాజశేఖర్ నాయుడు, పైనేని మురళి, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కుమార్, మాజీ ఎంపిటిసి వేమన నాయుడు ,బాలాజీ నాయుడు,నిరంజన్ రెడ్డి, హేమాద్రి యాదవ్, నాయకులు నారాయణ రెడ్డి, ముని రెడ్డి, కుప్ప య్య, వెంకటాచలం, నాగరాజు, గజేంద్ర, ముని రత్నం రెడ్డి,టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జూలై 9 దేశవ్యాప్త కార్మిక సమ్మె జయప్రదం చేయాలి



## ప్రచారంలో సీఐటీయూ

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం జూలై 5

కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, , జూలై 9న దేశవ్యాప్తంగా జరుగు సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని టి పి గూడూరు మండలంలోని వరకవి పూడి వాటర్ బేస్ లిమిటెడ్ రొయ్యలు ప్రాసెసింగ్ హేచరీలో మరియ ఎన్ సి సి కరెంటు ఉత్పత్తి కేంద్రంల లో కరపత్రాలు పంపిణీ చేసి యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మారిపోయిన రాజా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈపూర్ లక్ష్మయ్య మండల కమిటీ సభ్యులు మోచర్ల రాధయ్య, ఆటో యూనియన్ కార్యదర్శి అరణి గోపి,ఎల్లి గోపి, చింతా రామసుబ్బయ్య,జెడ్డా లెనిన్ కందిపాటి రమణమ్మ, అజ్మ తదితరులు పాల్గొన్నారు

# సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమం







స్వర్ణ సాగరం
శ్రీకాళహస్తి రూరల్

ప్రధాన అంశాలు: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి గారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి మండలం లోని శనగల మిట్ట, పెనుబాక గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారు ప్రజల సమస్య లను అడిగి తెలుసుకు న్నారు.

గ్రామ ప్రజల ఘన స్వాగతం: గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గారికి దుశ్యాలతో సన్మానించి, పూల వర్షం కురిపించి స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వ ప్రగతిని వివరణ: కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలకు జరిగిన మంచిని, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను ఎమ్మెల్యే గారు వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు: ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మరియు అధికారులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికికృషి జనసేన సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూలై 5

సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సర్వేపల్లి నియోజకవర్గం లోని తోటపల్లి గూడూరు మండలం తోటపల్లి పంచాయతీ పరిధిలో యువతతో మాట మంచికార్యక్రమం నిర్వహించారు జనసేన పార్టీని గ్రామస్థాయిలో పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన పార్టీ పైన నమ్మకంతో పార్టీలోకి రావాలని ఆలోచన కలిగిన వారితో వాళ్ళ ఇంటి వద్దకే వెళ్లి కలిసి వాళ్లతో కుటుంబ సభ్యులతో కలిపి మాట్లాడి వాళ్ళ యొక్క అభిప్రాయాలను సేకరించి గ్రామస్థాయిలో రాబోయే రోజుల్లో వార్డు స్థాయి నుంచి కమిటీలు వేసి వారికి రాబోయే రోజుల్లో గ్రామాలలో మంచి గుర్తింపు వచ్చే విధంగా గ్రామాల అభివృద్ధి మరియు గ్రామాలలోని సమస్యలను పరిష్కరించుకునే విధంగా గ్రామాల పర్యటన కార్యక్రమాన్ని కొనసాగిస్తావున్నాం అందులో భాగంగా ఈరోజు కొంతమందిని కలిసి వాళ్ళతో మాట్లాడడం జరిగింది ఇదేవిధంగా ప్రతి గ్రామంలో కూడా యువతని రాజకీయాలు వైపు నడిపించే దానికి రాష్ట్రం కోసం పవన్ కళ్యాణ్ తీసుకు వస్తున్న నిధులు కావచ్చు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిగా వచ్చు ఇంకా పూర్తిస్థాయిలో అందరికీ తెలియజేసే విధంగా కొన్ని కార్యక్రమాలను కూడా చేపట్టడం జరుగుతుంది అందులో ప్రతి ఒక్కరు కూడా భాగస్వామ్యలు అవ్వాలని వారికి వివరించడం జరిగింది. అదేవిధంగా యువత అంటే చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా గ్రామ అభివృద్ధికి మండల అభివృద్ధికి నియోజకవర్గాల అభివృద్ధికి మీ వంతు సహాయం చేయాలని వారికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, సందూరి శ్రీహరి ,స్థానిక నాయకులు మనోహర్,

# వైఎస్ఆర్సిపి నాయకులతో సమావేశం



నాగలాపురం -స్వర్ణ సాగరం,జూలై 05:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నాగలాపురంలో ప్రత్యేక కార్యక్రమం.ఈ కార్యక్రమనికి తిరుపతి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి అధ్యక్షతన,సత్యవేడు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నూకతోటి రాజేష్ సమక్షంలో "చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ"కార్యక్రమం నిర్వహిస్తున్నామని నాగలాపురం మండలం వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు అపరంజి రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అపరంజి రాజు మాట్లాడుతూ నేడు ఉదయం 9:00 గంటలకు గురు కళ్యాణ మండపం నాగలాపురం బైపాస్ లో సమావేశం కావున సత్యవేడు నియోజకవర్గ 7 మండలాల అధ్యక్షులు,ఎంపీపీలు, వైస్ఎంపీపీలు,జడ్పిటిసిలు,మండల, స్టేట్ వైసిపి నాయకులు,జిల్లా నాయకులు ,నియోజకవర్గ అనుబంధ అధ్యక్షులు,వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తప్పకుండా హాజరుకావలసినదిగా కోరారు.

# రాపూరు లో ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు..

రాపూరుస్వర్ణ సాగరం జూలై 5



మండలంలోని సి వి కే కళాశాలలో శనివారం నాడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలును మేరా యువ భారత్ మరియు రాపూరు యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేరా యువ భారత్ జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి, ప్రిన్సిపల్ కృష్ణవేణి పాల్గొన్నారు..ముందుగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం విద్యార్థులకు వ్యాసరచన వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు..ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ నేటి రోజులో ప్రతి ఒక్కరు రోజుకు ఒక అరగంట పాటు వ్యాయామ చేయటం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి అని అన్నారు..అలానే ఆటలు ఆడటం వలన మానసికంగా బలంగా ఉండొచ్చని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, రాపూరు యూత్ క్లబ్ అధ్యక్షులు శివకుమార్, ఎన్ ఎస్ ఎస్ సిబ్బంది సాయి కిరణ్ , కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# నిండు ప్రాణం బలి తీసుకున్న బస్సు లారీ యాక్సిడెంట్







రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 05

శనివారం ఉదయం రేణిగుంట మండలం రమణ విలాస్ సర్కిల్ సమీపంలోని నారాయణ కాలేజ్ ఎదురుగా ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కర్ణాటక రిజిస్ట్రేషన్ కేఏ34సీ 5223 గల లారీ టైరు పంక్చర్ కావడంతో వార్నింగ్ బోర్డులు, ట్రయాంగిల్స్ మొదలైన భద్రతా చర్యలను పాటించకుండా నిలపెట్టడంతో అమరారాజా కంపెనీ పిచ్చాటూరు రూటు ఉద్యోగుల బస్సు ఏపీ39 యూకే 9397 లారీని వెనుక వైపున ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఒక మహిళ ఊహ మహాలక్ష్మి ఘటనా స్థలంలోనే మృతి చెందింది. 15 మంది ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. గాయపడినవారిని వెంటనే అమర ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పోలీసులు కేసు నమోదు చేశారు. మరిన్ని వివరాల కోసం దర్యాప్తు కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నియామకం - షేక్ సిరాజ్ భాషా కృతజ్ఞతలు



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నన్ను నియమించినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ గౌరవప్రదమైన బాధ్యత నాకు అప్పగించిన పార్టీ అధ్యక్షులు, నాయకులు మరియు కార్యకర్తలందరికీ నా ధన్యవాదాలు. ఈ కొత్త పాత్రలో ప్రజలకు సేవ చేయడానికి, పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇస్తు న్నాను. రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం కోసం ఈ పదవిని గొప్ప అవకాశంగా భావిస్తున్నాను.

నా కృతజ్ఞతలు తెలియజేయదగిన వ్యక్తులు:

వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు (పార్టీ అధ్యక్షులు): ఈ బాధ్యతాయుత పదవికి నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు. వారి దార్శనిక నాయకత్వం, ప్రజాసేవా నిబద్ధత నాకు స్ఫూర్తిదాయకం. వారి నాయకత్వంలో పార్టీ అభివృద్ధి, రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని నమ్ముతున్నాను. వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు: నాకు మార్గదర్శకులుగా ఉన్నందుకు కృతజ్ఞతలు. వారి అనుభవం, సలహాలు విలువైనవి. వారి మార్గదర్శకత్వంలో రాజకీయంగా ఎంతో నేర్చుకున్నాను. వారి ప్రోత్సాహం, మద్దతు నాకు బలాన్నిచ్చాయి.

పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గారు (రాజంపేట పార్లమెంట్ సభ్యులు): ప్రోత్సాహానికి ధన్యవాదాలు. వారి నిరంతర మద్దతు, ప్రోత్సాహం నాకు ఉత్సాహాన్ని కలిగిస్తుంది. వారి అనుభవం, సలహాలు ఉపయోగపడతాయి.

భూమన కరుణాకర్ రెడ్డి గారు (చిత్తూర్ ఉమ్మడి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు): వారి మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు. వారి నాయకత్వంలో జిల్లాలో పార్టీ బలోపేతం అయ్యింది. వారి అనుభవం, సలహాలు ఉపయోగపడతాయి.

గురుమూర్తి గారు (తిరుపతి పార్లమెంట్ సభ్యులు): సహకారానికి ధన్యవాదాలు. వారి సహకారం, మద్దతు ఉపయోగపడ్డాయి. వారి అనుభవం, సలహాలు విలువైనవి.

బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు (శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు): వారి అనుభవం, రాజకీయ సలహాలు నాకు మార్గదర్శకంగా ఉన్నాయి.

ఖాదర్ భాషా గారు (వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు): సహాయ సహకారాలకు కృతజ్ఞతలు. వారి మద్దతు, సహకారం నాకు బలాన్నిచ్చాయి.

# కారులో తరలిస్తున్న ఎర్రచందనం దుంగలు స్వాధీనం

నాయుడుపేట స్వర్ణసాగరం జూలై 5



నాయుడుపేట పట్టణం లోని అగ్నిమాపక శాఖ కార్యాలయం వద్ద నాయుడుపేట–వెంకటగిరి రహదారిపై శనివారం అటవీశాఖ అధికారులు ఒక టన్ను ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.వెంకటగిరి నుంచి. చెన్నైకి ఎర్రచందనం దుంగలు తరలిస్తున్న కారు నాయుడుపేట అగ్నిమాపక శాఖ కార్యాలయం వద్ద మోటర్ బైక్ను ఢీకొని నిలసిపోయింది. ప్రమాదాన్ని గుర్తించిన అగ్నిమాపక సిబ్బంది కారు వద్దకు రావడంతో ఎర్రచందనం దుంగలు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. అగ్నిమాపక సిబ్బంది అటవీ శాఖ అధికారులకు సమాచారం అందిం చడంతో నాయుడుపేట అటవీ శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ఎర్రచందనం దుంగలు గల కారును తమ కార్యాలయం వద్దకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు.

# బాబు షూరిటీకి లేదు.. గ్యారంటీ..?











## రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో.. కార్యక్రమంలో

## - కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, నియోజకవర్గ ఇన్చార్జి కృపా లక్ష్మి

గంగాధర నెల్లూరు:(శ్రీరంగరాజపురం ) (జులై 5)

ఇష్టం వచ్చినట్టుగా మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన మోసగాడు చంద్రబాబు అని, మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, నియోజకవర్గ ఇన్చార్జి కృపా లక్ష్మి ధ్వజమెత్తారు. శనివారం గంగాధర నెల్లూరు మండలంలోని వింజం పంచాయితీ సిద్దేశ్వర స్వామి కొండ ఆలయ సమీపంలోని ఓ కళ్యాణ మండపంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఎంపీపీ అనిత, నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో , క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు షూరిటీ కి లేదు గ్యారెంటీ అని, అసాధ్యమైన అలివి లేని హామీలను ఎరగా వేసి ప్రజలను మోసగించారని, చంద్రబాబు మొదటినుండి మోసపూరితంగానే వ్యవహరించడం ఆనవాయితీ అని, సొంత పిల్లనిచ్చిన మామకే వెన్నుపోటు పొడిచి పార్టీని చేజిక్కించుకొని అధికారంలోకి వచ్చాడని గుర్తుకు చేశారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలందరికీ వెన్ను పోటు పొడిచి సీఎం కుర్చీ కోసం కూటమి నాయకుల ందరికీ చేత అబద్ధపు హామీలను ప్రజలలోకి తీసుకు పోయి నేడు అధికాం౯ంలోకి రాగానే మేనిఫెస్టోని చెత్తబుట్టలో పడేసారన్నారు. గత ప్రభుత్వంలో మేనిఫెస్టోను కురాన్ బైబిల్ భగవద్గీతగా భావించగా 99 శాతం ఇచ్చిన హామీలను నెరవేర్చిన జగనన్న ప్రభుత్వం , నేడు దాదాపు 143 అపద్ధపు హామీలను ఇచ్చి కేవలం రెండు మూడు పథకాలే అరా కొరవ అమలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఓటిపిల ద్వారా, రిజిస్ట్రేషన్లు చేయించి బాండ్లు కూడా ఇచ్చారని వాటన్నిటిని కూటమి ప్రభుత్వం నాయకులు గ్రామాలలోకి వచ్చినప్పుడు బాండ్లను చూపించి నిలదీయాలని అన్నారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ప్రజలను మోసగించిన విధానాన్ని గ్రామస్థాయి వరకు తీసుకుపోయి ప్రజలందరికీ చైతన్యవంతం కలిగించాలని కోరారు. క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేస్తే చంద్రబాబు చేసిన మోసాలు వస్తాయని వాటన్నిటిని ప్రజలందరికీ తెలియజేసేలా మండల స్థాయిలో గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలందరికీ చంద్రబాబు చేస్తున్న మోసాలను ఎండగట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఎంపీపీ అనిత, మాజీ రాష్ట్ర గ్రీనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు, సీనియర్ నాయకులు ముని రాజారెడ్డి, చిన్నమ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వీరక నెల్లూరు కోదండన్, మాజీ మండల కన్వీనర్ సురేంద్రరెడ్డి, నియోజకవర్గ యువత అధ్యక్షులు కిషోర్ రెడ్డి, వింజం గ్రామ సర్పంచ్ రామక్క, మాజీ సర్పంచ్ గోవిందన్, ఎంపీటీసీ హనీఫ్ బాషా, ఆర్టిఐ అధ్యక్షులు ఢిల్లీ కుమార్, సర్పంచుల సంఘం అధ్యక్షులు ఏకాంబరం, జిల్లా బూత్ కన్వీనర్ వెంకటేష్ రెడ్డి, అంబోదరపల్లి బాబురెడ్డి, గోవిందరెడ్డి, వెంకటేష్ రెడ్డి, వేల్కూరు కుట్టి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పరిపాలన తొలి అడుగు కార్యక్రమం





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్ తేదీ: జూలై/05/2025

స్థలం: ఎంఆర్ పల్లి, 20వ డివిజన్, ఉల్లిపట్టేడ పాత మాదిగపల్లి

కార్యక్రమం: పరిపాలన తొలి అడుగు ముఖ్య అతిథి: తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మరియు గ్రీనరీ బ్యూటిఫికేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యం: యూనిట్ ఇంచార్జ్ కొట్టే హేమంత్ రాయల్

కార్యక్రమ వివరాలు: ఇంటింటికి వెళ్లి కరపత్రాల పంపిణీ. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరణ. మహిళలకు భద్రత. వృద్ధులు మరియు వితంతువులకు పింఛన్లు. యువతకు ఉపాధి. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు. కొత్త పథకాల ప్రకటన: ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు. ఎన్టీఆర్ గృహాల కేటాయింపు.పాల్గొన్నవారు: యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ నాయి బ్రాహ్మణ చైర్మన్ వద్ది కోటి సదాశివం క్లస్టర్ ఇంచార్జ్ సుధాకర్ రెడ్డి నగర అధ్యక్షులు ఒట్టి ఉంట చినబాబు మన్యం శ్రీనివాసులు మునిశేఖర్ రాయల్ 20వ డివిజన్ నాయకులు: వెంకటేష్ యాదవ్, రమేష్, ప్రవీణ్, నరేంద్ర, కొండారెడ్డి, రాజశేఖర్, మస్తానమ్మ, పద్మ, తరుణి తెలుగు యువత నాయకులు మహిళలు

# వింత వ్యాధితో బాలుడు మృతి..

విడవలూరు, స్వర్ణ సాగరం జూలై 5 :



కండరాల వ్యాధితో బాలుడు మృతి చెందిన ఘటన మండలం లోని అలాగనిపాడు లో చోటు చేసుకుంది. తల్లిదండ్రులు వివరాలు మేరకు గ్రామానికి చెందిన చల్లా హరికృష్ణ, పద్మావతి దంపతులకు ఇద్దరు సంతానం. వారి ఏకైక కుమారుడు లక్ష్మి నరసింహ (12). 7 వ తరగతి చదువుతున్నాడు. పుట్టుకతో బాగున్నాడు. 6 తరగతి వరకు స్కూల్ కు సైకిల్ పై వెళ్ళాడు. ఈ క్రమంలో వింత వ్యాది కండరాల వ్యాది కి గురైనాడు. దాంతో కొద్ది కాలం ఎత్తు కాళ్లతో నడుచుకుంటూ స్కూల్ కు వెళ్ళాడు. క్రమంగా కాళ్ళు చచ్చు పడడంతో మూడు నెలలుగా మంచం పట్టాడు. అశ్వస్థకు గురై శ్వాస ఆడక శనివారం మృతి చెందాడు.



## మిన్నంటిన రోదనలు

ఒక్కడే కుమారుడు కావడ ంతో ఎలాగైనా బ్రతికించటానికి లక్షలు ఖర్చు చేసి చెన్నై, తిరుపతి, నెల్లూరు తదితర చోట్ల ఆసుపత్రి చూపించినా ప్రయోజనం లేకపోవడం తో తల్లిదండ్రులు పెట్టె ఆర్త నాదనలు మిన్నంటాయి. చిన్న పిల్లవాడు కావడంతో గ్రామం లో విషాదం నెలకొంది.

# కాణిపాకం కాణిపాక స్వామివారి నిత్య అన్నదానానికి విరాళం



## విరాళం చెక్కును ఆలయ ఏఈఓ కి అందజేసిన దాత

కాణిపాకం జూన్ 5 స్వర్ణ సాగరం

కాణిపాకం స్వామివారి నిత్య అన్నదానం కు విరాళం . కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానికి విరాళం –1,16,116 రూపాయలు, (చెక్కు) దాత బొల్లినేని ధనంజయ నాయుడు , ఎగువ మారేడుపల్లి పల్లి, తవణంపల్లి మండలం వాస్తవ్యులు, ఆలయ అధికారులు వీరికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, తదితరులు ఉన్నారు.

# కనిగిరి సబ్ - డివిజన్లోని పలు పోలీసు స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ A.R దామోదర్ ఐ.పి.యస్ గారు.

## మొహరం వేడుకలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లునేరాల కట్టడి, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలి: జిల్లా ఎస్పీ గారు








కనిగిరి స్వర్ణ సాగరం జులై 05

కనిగిరి సబ్ – డివిజన్ పరిధిలోని పామూరు, చంద్రశేఖర్ పురం, వెలిగండ్ల,కనిగిరి మరియు HM పాడు పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ దామోదర్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని పరిసరాలు, పలు రికార్డ్స్, రిషప్షెన్ రిజిష్టర్ ని తనిఖీ చేసి మండల పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు, పిర్యాదుల తీరుతెన్నులు, కేసుల స్థితిగతులు మొదలగు అంశాలను పరిశీలించారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సంఘటనలపై, ప్రజా పిర్యాదు వేగంగా స్పందించాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో నాణ్యమైన వేగవంతమైన దర్యాప్తు చేయాలని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు.లోక్ అదాలత్ లో రాజీపడదగిన కేసులలో రాజీపడేటట్లు ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, రాజీ పడ్డ దగిన కేసుల్లో ఇరువర్గాల వారిని పిలిపించి చిన్నచిన్న కేసులతో ధనం మరియు సమయాన్ని వృద్ధ చేసుకోవద్దని, సమస్యల పరిష్కారానికి రాజీ మార్గం రాజ మార్గమని వారికి అర్థమయ్యే విధంగా తెలపాలని అధికారులకు సూచించారు.మొహరం వేడుకలను ప్రశాంతంగా, ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు.ముఖ్యంగా మొహరం ఊరేగింపులు జరిగే మార్గాల్లో మరియు జనాభా అధికంగా ఉండే ప్రాంతాలలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎక్కడైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అటువంటి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు.మొహర్రం వేడుకలను శాంతియుతంగా జరుపుకోవడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.ప్రజలను భాగస్వామ్యం చేస్తూ





సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విస్తృతంగా స్కూల్ /కళాశాలల్లో అవగాహన కల్పించాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టాలు, గురించి, అవగాహన కల్పించాలని సూచించారు. రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, గస్తీ విధులు పటిష్టంగా నిర్వర్తించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. చెడు నడతగల వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, బీట్లు తిరిగే సమయంలో పలు షీట్లు కలిగిన వారిని చెక్ చేయాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు సైబర్ మోసలపై, మాధకద్రవ్యాల పట్ల జరుగు అనర్ధాలపై అవగాహన కల్పించాలన్నారు.జిల్లా ఎస్పీ గారు వెంట కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్,ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, పామూరు సీఐ బీమా నాయక్, కనిగిరి సీఐ ఖాజావలి మరియు సిబ్బంది ఉన్నారు.

# శ్రీకాళహస్తి లారీ అసోసియేషన్ సమ్మెకు సిద్ధం



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

సమ్మె తేదీ: ఈనెల 9వ తేదీ (జగనన్న సార్వత్రిక సమ్మెలో భాగంగా)

స్థలం: శ్రీకాళహస్తి కారణం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు ప్రధాన డిమాండ్: లేబర్ కోడ్ల రద్దు, పాత కార్మిక చట్టాల అమలు

ర్యాలీ: ఆదివారం శ్రీకాళహస్తిలో సీఐటీయూ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీముఖ్యమైన అంశాలు: శ్రీకాళహస్తి లారీ అసోసియేషన్ సభ్యులు జగనన్న సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నారు. దేశవ్యాప్తంగా రవాణా వ్యవస్థను స్తంభింపజేస్తామని హెచ్చరించారు. లేబర్ కోడ్ల రద్దు, పాత కార్మిక చట్టాల అమలు వరకు పోరాటం కొనసాగుతుందని సీఐటీయూ నాయకులు స్పష్టం చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం స్థానిక లారీ అసోసియేషన్ కార్యాలయం వద్ద సమ్మె కరపత్రాలు ఆవిష్కరించారు. ఆదివారం శ్రీకాళహస్తిలో జరిగే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని సీఐటీయూ పిలుపునిచ్చింది.సమావేశంలో పాల్గొన్నవారు: సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య గంధం మణి లారీ అసోసియేషన్ నాయకులు

# జాతీయ లోక్ అదాలత్ లో 543 కేసులు పరిష్కారం.

కనిగిరి స్వర్ణ సాగరం జులై 05



కనిగిరి కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు.

కనిగిరి కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 543 కేసులు పరిష్కారం అయినట్లు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి.రూపశ్రీ తెలిపారు. ఈసందర్భంగా క్రిమినల్ కేసులు 224,సివిల్ కేసులు 29,భరణం కేసులు 2,ఎస్ టి సి 287,పి ఎల్ సి 1 ఇరువర్గాల వారిని రాజీ కుదిర్చి పరిష్కరించినట్లు జడ్జి తెలిపారు.కక్షలు, కార్పణ్యాలకు వెళ్లకుండా రాజీ మార్గంలో వెళ్లి రాజ మార్గాన్ని అనుసరించాలని రాజీ మార్గమే రాజ మార్గం అని లోక్ అదాలత్ లో రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్లే అని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి జడ్జి బి. రూపశ్రీ అన్నారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు,న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ న్యాయవాదులు,పోలీస్ సిబ్బంది,పారా లీగల్ వాలంటీర్లు,న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమ్మె లో పాల్గొనండి





కనిగిరి స్వర్ణ సాగరం జులై 05

దేశవ్యాప్తంగా ఉద్యోగ కార్మికుల తో పాటు అన్ని రంగాల ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి రమేష్ కోరారు. హనుమంతునిపాడు మండలంలోని వేములపాడు హనుమంతులపాడు మండల కేంద్రంలో సిఐటియు ప్రచార జాత నిర్వహించారు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్వదేశీ విదేశీ ప్రయోజనాలు ప్రయోజనాలు ప్రయోజనాల కోసం కార్మికులను కట్టు బానిసలు చేసి లేబర్ కోర్సును తెచ్చారని తెలిపారు వీటిని రద్దు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేయడానికి నిలుపుదల చేయాలని పెన్షన్ ఉపాధి భద్రత కల్పించాలని స్కీం వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉపాధి కార్మికులకు 200 రోజులు పని 600 రూపాయలు వేతనం ఇవ్వాలని పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించాలని మిడ్ డే మీల్స్ ఆశ అంగన్వాడి వీఆర్ఏ వీవోఏ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలు నిర్వహించాలని తెలిపారు ప్రభుత్వంలో ఖాళీగా ఉన్నటువంటి ఉద్యోగాలను భర్తీ చేసి యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రాయల మాలకొండయ్య రూబేను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు సిఐటియు మండల కార్యదర్శి చింతకుంట్ల ఏసు ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల కార్యదర్శి కేతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రజిని వీఆర్ఏ సంఘం నాయకులు ఉస్తేల నారాయణ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ధారా నాగార్జున ఉపాధి కూలీల సంఘం నాయకులు తిరుపతయ్య తోపాటు అంగనవాడి టీచర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు వీఆర్ఏలు తాపీ వర్కర్స్ ఆటో వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారం అభినందనీయం.

## ప్లేట్ల అందజేస్తున్న చదలవాడ బాల గురవయ్య, కోమటికుంట్ల బాబురావు.

కనిగిరి స్వర్ణ సాగరం జులై 05

దాతల సహకారం అభినందినీమని మోడల్ స్కూల్ ఇన్చార్జ్ హరికృష్ణ అన్నారు.శనివారం కనిగిరి మోడల్ స్కూల్ నందు కిషోర్ అధ్యక్షతన ప్లేట్ల పంపిణీ విశ్రాంతి సిండికేట్ బ్యాంక్ మేనేజర్ చదలవాడ బాలగురయ్య తల్లి చదలవాడ కొండమ్మ జ్ఞాపకార్థం 300 ప్లేట్లను బహూకరించారు, కోమటికుంట్ల బాబురావు వారి తండ్రి భీమయ్య జ్ఞాపకార్థం 100 ప్లేట్లను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చక్కగా చదివి ఉన్నత స్థితికి ఎదగాలని వారు ఆకాంక్షించారు గతంలో ప్రభుత్వ బడులు చాలా దయానంద స్థితిలో ఉండేవని ఇప్పుడు మాత్రం ప్రభుత్వ బడులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మెరుగులు దిద్దుకున్నాయని అన్నారు ఈ క్రమంలో ఎస్ఎంసి చైర్మన్ పందిటి మోహన్ మాట్లాడుతూ అడగంగానే పాఠశాలకు ప్లేట్లు బహూకరించిన ఈ ఇరువురికి అభినందనలు అన్నారు అనంతరం వారికి శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



